www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 128 | బుధవారం 27, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00









# ఉస్మానియా ఆస్పత్రిలో ఇద్దరు రోగులు మృతి..

## కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశ వ్యాప్తంగా కరోనా మళ్లీ అలజడి సృష్టిస్తోంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 116 కేసులు నమోదు కాగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో ప్రస్తుతం 4,170 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 కేసులు 69కి చేరాయి.కాగా.. తెలంగాణలో సైతం కరోనా మహమ్మారి విస్తరిస్తోంది. హైదరాబాద్?లోని ఉస్మానియా ఆస్పత్రిలో కరోనా కారణంగా ఇద్దరు రోగులు మృతి చెందారు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉస్మానియా ఆస్పత్రిలోని ఎమర్జెన్సీలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరాడు. అతను కూడా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. కాగా.. ఆ ఇద్దరు రోగులకు కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ అని తేలింది. ఇద్దరు రోగులు కూడా తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు ఆస్పత్రి సుపరిండెంట్ నాగేంద్ర పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 55, ఏపీలో 29 యాక్టివ్ కేసులు ఉన్నట్టు సమాచారం. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో దేశ వ్యాప్తంగా నైట్ కర్ఫ్యూ విధించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా.. ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు పీజీ డాక్టర్లు కూడా కరోనా బారిన పడినట్లు తేలింది.

# కొవిడ్ న్యూ స్ట్రెయిన్ ప్రమాదకరం కాదు..

## ఆందోళన వద్దు: ఢిల్లీ ఆరోగ్య మంత్రి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కరోనా న్యూ స్ట్రెయిన్ వేగంగా విస్తరిస్తుండటంపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న కొవిడ్ స్ట్రెయిన్ అంత ప్రమాదకరం ఏమీ కాదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కరోనా బాధితుల కోసం ఆస్పత్రుల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. 'దేశంలో విస్తరిస్తున్న కొవిడ్ న్యూ స్ట్రెయిన్ ఒమిక్రాన్ రకం కరోనా వైరస్‌కు సబ్ వేరియంట్. ఇది రెండు రూపాల్లో ఉంది. ఈ రెండు రూపాలు కూడా ప్రమాదకరం కాదు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే తప్ప భయాందోళనలు సృష్టించకూడదు. కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహిస్తున్నాం' అని ఢిల్లీ ఆరోగ్య మంత్రి చెప్పారు.

# విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటది

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటుందని సీపీఐ తెలంగాణ కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు సీపీఐ కార్యాలయంలో సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూనంనేని సాంబశివరావు, నారాయణ, చాడా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... "తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ 99వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ప్రకటించుకున్న రోజు అనేక బలిదానాలను, అనేక త్యాగాలను ఎదుర్కొని 99 ఏళ్లుగా ముందుకు నడుస్తున్నాం. 1849 కార్ల్‌మార్క్స్ కమ్యూనిస్ట్ మేనిఫెస్టో రూపొందించారు" అని కూనంనేని సాంబశివరావు తెలిపారు.

# మేడిగడ్డ కుంగిపోవటం తెలంగాణకే తలవంపులు

ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారు

కాళేశ్వరం డిజైన్ చేశానని చెప్పుకున్న

కేసీఆర్ ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు

కనీసం కాలువలు కూడా తవ్వలేదు

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో

అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం

మంత్రి కోమటి రెడ్డి

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణలో పాలనను గాడిలో పెడుతున్నామని, ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం కలెక్టరేట్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం డిజైన్ చేశానని చెప్పుకున్న కేసీఆర్ ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని, కనీసం కాలువలు తవ్వలేదని విమర్శించారు. మేడిగడ్డ కుంగిపోవటం తెలంగాణకే తలవంపులని అన్నారు. మేడిగడ్డ కుంగటం విధ్వంస చర్య అని కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళు న్నామన్నారు. పేదవాడి ఆత్మగౌరవం నిలబెడతామని, నిజాయితో కూడిన పాలన ప్రజలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు.

# అయోధ్య రామాలయంలో 392 పిల్లర్లు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అయోధ్యలో రామాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అద్భుతకమైన కళాకృతులతో ఆలయ నిర్మాణం సాగుతోంది. జనవరి 22వ తేదీన ఆ ఆలయంలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట జరగనున్నది. అయితే ఈ ఆలయ నిర్మాణం కోసం 392 పిల్లర్లు వాడినట్లు రామజన్మభూమి ట్రస్టు జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. 14 ఫీట్ల వెడల్పుతో పెర్‌కోటాను తీర్చిదిద్దారు. సుమారు 732 మీటర్ల ఉంటుంది. రామాలయం కాంప్లెక్స్‌లో దాదాపు 70 శాతం ఏరియా గ్రీన్‌గా ఉంటుందన్నారు.

# వాహనదారులకు గుడ్ న్యూస్..

## పెండింగ్ చలాన్ల ఆఫర్‌పై జీవో విడుదల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వాహనాలపై ఉన్న పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై తెలంగాణ ప్రభుత్వం భారీ డిస్కౌంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా వాహనాలపై దాదాపు రెండు కోట్లకు పైగా చలాన్లు పేరుకుపోవడంతో పోలీసుల సూచన మేరకు ప్రభుత్వం చలాన్ల చెల్లింపునకు రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ బంపర్ ఆఫర్ డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 10వ తేదీ వరకు అమల్లో ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. ఈ తేదీల్లో ప్రభుత్వం ప్రకటించిన రాయితీని సద్వినియోగం చేసుకుని వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లకు క్లియర్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. కాగా, వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లకు రాయితీ కల్పించిన ప్రభుత్వం.. తాజాగా దీనికి సంబంధించిన జీవో జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ కార్యదర్శి ఈ రోజు ఉత్తర్వులు జారీ చేశారు.




# మోడీతో రేవంత్ భేటి

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



విభజన చట్టం ప్రకారం తెలంగాణ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం నాడు ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధానమంత్రిని నరేంద్రమోదీని కలిశారు. ప్రధాని మోదీతో అరగంటపాటు సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో చర్చించిన పలు అంశాలను మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ...రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధానిని కలిశామని చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం.. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలని కోరామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం ఒక మేజర్ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని ప్రధానిని అడిగామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుకు మంజూరు చేయాలని కోరామన్నారు. తెలంగాణకు సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని అడిగామని చెప్పారు. నేతల ఆర్థిక అరాచకత్వంతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయిందన్నారు. అప్పుల్లో కూరుకున్న తెలంగాణకు.. ఆర్థిక సాయం చేయాలని ప్రధానిమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశామని చెప్పారు. 2015-19, 2020-21కి సంబంధించి రూ. 450 కోట్లు రావాల్సిన కొన్ని నిధులు గురించి అడిగామన్నారు. నీటి పారుదల, విద్య, వైద్యం సహా అన్ని రంగాల్లో కేంద్ర సహకారాన్ని కోరినట్లు చెప్పారు. ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారని.. కేంద్రం నుంచి సహకారం అందిస్తామని చెప్పారు. నిబంధనల సడలింపు గురించి, ఇతర మినహాయింపుల గురించి అడగలేదన్నారు. విభజన హామీలతో పాటు అదనంగా కొన్ని అంశాలను అడిగినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఉన్న సమాచారాన్ని ప్రధానికి వివరించామని చెప్పారు. శ్వేత పత్రం గురించి కూడా ఆయనకు తెలియజేశామని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు కేంద్రం నుంచి అందించే సహాయం అందించాలని కోరామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఇది చేతల ప్రభుత్వం.. మాటల ప్రభుత్వం కాదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని.. మాటల ప్రభుత్వం కాదని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు సచివాలయంలో ప్రజా పాలనపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ఈ నెల 28వ తేదీ నుంచి ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలపై ప్రభుత్వ అధికారుల దగ్గర విజ్ఞప్తులు తెలియజేయవచ్చని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని 28వ తేదీన మొదలు పెట్టబోతున్నామని చెప్పారు. 6 జోన్లు, 30 సర్కిళ్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. అన్ని వార్డులు ప్రజలకు 6 గ్యారంటీలపై వివరిస్తామన్నారు. ప్రజలు అందరు ముందుకు వచ్చి సమస్యలపై వినతులు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రతి వార్డులో 4 చోట్ల కౌంటర్లు ఏర్పాటు చేస్తామని.. అక్కడ సమస్యలపై విజ్ఞప్తులు తీసుకుంటారని అన్నారు. ప్రతి టీమ్ కు ఓ లీడర్‌తో పాటు వారికి అవేర్ నేస్ కోసం 7 గురు సభ్యులు అందుబాటులో ఉంటారని అన్నారు. మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి వారి విజ్ఞప్తులు తీసుకుంటామన్నారు. అన్ని శాఖలలో కలిసి ఈ ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తామని చెప్పారు. ప్రతి వార్డుకు టైం టేబుల్ ఇచ్చామని... ఏ సమయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారో ముందే తెలియజేస్తామని తెలిపారు. 150 వార్డులల్లో 28వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు విజ్ఞప్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి విజ్ఞప్తి తీసుకుంటామన్నారు.30 సర్కిళ్లకు గానూ 30 స్పెషల్ ఆఫీసర్లను నియమించామని చెప్పారు. అభయ హస్తం అమలు చెయ్యడం మా ప్రధాన ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లోనే 2 పథకాలను అమలు చేశామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ రైడ్, ఆరోగ్య శ్రీ ను 10 లక్షలకు పెంచామని తెలిపారు. ప్రజా పాలనలో ప్రజల సమస్యలపై ప్రజావాణి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇన్ని రోజుల పాటు ప్రజా సమస్యలపై వినే వారు లేరని.. కానీ తాము ప్రజల కోసం పని చేసే వాళ్లమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# కరోనా వేరియంట్ తీవ్రతను ఎలా లెక్కిస్తారు.. జేఎన్.1 అత్యంత ప్రమాదకారా ?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

కరోనా రెండు సంవత్సరాల క్రితం వరకూ పేరు వింటేనే వెన్నులో వణుకు పుట్టేది. ఈ మహమ్మారి ఎన్నో ప్రాణాలను బలిగొన్నది. ఆ తరువాత రూపాన్ని, స్వభావాన్ని మార్చుకున్నా.. ప్రజలపై పెద్దగా ప్రభావం చూపలేదు. 2021 తరువాత ఒమిక్రాన్ రూపంలో, ఆ తరువాత దాని ఉపవేరియంట్లుగా ఉనికిని చాటుకునే విఫల ప్రయత్నం చేసింది. 'హమ్మయ్య! ఇక కరోనా కనుమరుగైంది' అని ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మరోసారి జేఎన్.1 రూపంలో కలకలం రేపుతున్నది. కరోనా ఉప వేరియంట్ అయిన ఒమిక్రాన్ కుటుంబానికి చెందిన జేఎన్.1 ప్రస్తుతం దేశంలో అలజడి సృష్టిస్తున్నది. కేరళలో తొలిసారిగా వెలుగుచూసిన ఈ వేరియంట్ ప్రభావంతో అక్కడ రోజూ వందల కేసులునమోదు అవుతున్నాయి. మరణాలూ తప్పడం లేదు. చాపకింద నీరులా ఇది వ్యాపిస్తున్నది.జేఎన్.1 మరీ కొత్త వేరియంట్ కాదు. మూలాలు పాతవే. ఒమిక్రాన్ ఉపవేరియంట్ అయిన బీఏ.2.86 నుంచి వచ్చిన మరో ఉపవేరియంట్. దీన్ని తొలుత ఫ్రాన్స్‌లో గమనించారు. అనంతరం అమెరికాతోపాటు ఇతర దేశాల్లో వ్యాపిస్తూ వచ్చింది. మన దగ్గర మొదటి కేసును కేరళలో గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ పరిస్థితిని 'వేరియంట్ ఆఫ్ ఇంట్రస్ట్'గా ప్రకటించింది. వేరియంట్ ఆఫ్ కన్సర్న్ అంటే.. అత్యంత ప్రమాదకారి అని అర్థం. వేరియంట్ ఆఫ్ ఇంట్రస్ట్ అంటే.. మధ్యస్థం అని భావించాలి. సాధారణంగా, వేరియంట్ తీవ్రతను మూడు కేటగిరిల్లో అధ్యయనం చేస్తారు. ఆ తరువాత అది ఏ రకానికి చెందినదో నిర్ధారిస్తారు. ఇందులో అనేక అంశాలు ఇమిడి ఉన్నాయి.

1. గ్రోత్.. అంటే వైరస్ తన సంతతిని విస్తరించుకుంటూ కేసులను పెంచే సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. ఈ రకమైన గ్రోత్ జేఎన్.1లో మధ్యస్థంగా ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.
2. ఇమ్యూన్ ఎస్కేప్.. గతంలో మనకు సమకూరిన ఇన్‌ఫెక్షన్‌ను తట్టుకునే శక్తిని లేదా వ్యాక్సిన్‌తో సమకూరిన బలాన్ని ఛేదించే గుణం. ఈ వేరియంట్‌లో రోగ నిరోధక శక్తితోపాటు వ్యాక్సిన్ వల్ల ఏర్పడిన యాంటీబాడీస్‌ను ఎదుర్కొనే స్వభావం మధ్యస్థంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.
3. వ్యాధి తీవ్రత.. ఇది కూడా తక్కువగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించింది.

**ఆ ఒక్క మ్యుటేషనే జేఎన్.1కు బలం**

ఆ వేరియంట్‌లోని ఎల్455ఎస్ అనే స్పైక్ ప్రొటీన్‌లో ఏర్పడిన మ్యుటేషన్ వల్లనే దీన్ని జేఎన్.1అని పిలుస్తున్నారు. ఒమిక్రాన్ ఉపవేరియంట్ అయిన బీఏ.2.86 లోని స్పైక్ ప్రొటీన్లలో 20 మ్యుటేషన్లు ఉండగా.. దాని ఉపవేరియంట్ అయిన జేఎన్.1 వైరస్‌లోని స్పైక్‌ప్రొటీన్లలో 21 మ్యుటేషన్లు ఉన్నాయి. ఆ 21వ మ్యుటేషన్.. జేఎన్.1కు చెందిన ఎల్455ఎస్ అనే స్పైక్ ప్రొటీన్‌లో ఏర్పడింది. ఈ మ్యుటేషన్ల వల్లనే వైరస్‌కు గ్రోత్, ఎస్కేప్ శక్తి అధికం. అంటే, వేగంగా వ్యాపించే స్వభావంతో పాటు యాంటీబాడీస్‌ను, రోగ నిరోధక శక్తిని అధిగమించే శక్తి కొంత ఎక్కువగానే ఉన్నాయి. జేఎన్.1 అనేది బీఏ.2.86కు ఉపవేరియంట్ కావడంతో.. దీన్ని ఆర్టీపీసీఆర్ టెస్టులో నిర్ధారించలేం. జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాల్సిందే.

అందుకే కేరళలో..కేరళలో అంతర్జాతీయ వాతావరణం ఎక్కువ. ప్రపంచంలోని ప్రతి మూల నుంచీ రాకపోకలు ఉంటాయి. దీనివల్ల ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారి కారణంగా వైరస్ వ్యాపించే ఆస్కారం అధికం. ఈ క్రమంలోనే, దేశంలోనే తొలి కరోనా కేసు కూడా ఇక్కడే నమోదైంది. ఇప్పుడు జేఎన్.1 కేసు సైతం కేరళలోనే తొలుత వెలుగు చూసింది. దీనికితోడు, ఇక్కడ ప్రజాఆరోగ్య వ్యవస్థ బలంగా ఉంది. అంటే, ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే పరీక్షలు చేస్తారు. దీనివల్ల కూడా కేసులు ఎక్కువగా బయటపడుతున్నాయి. ఇతర ప్రాంతాల్లో నిర్ధారణ పరీక్షలు తక్కువ కావడం వల్ల కేసుల సంఖ్య తక్కువ స్థాయిలో కనిపించవచ్చు.

# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. నలుగురు మృతి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబంలో నలుగురు దుర్మరణం పాలైన ఘటన ఇవాళ ఉదయం మధ్యప్రదేశ్‌లోని గుణా జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. దట్టమైన పొగమంచు కారణంగా స్క్రాప్ లోడ్‌తో ఉన్న లారీ కారును ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించగా.. లారీ అదుపు తప్పి కారుపై పడిపోయింది. ఈ క్రమంలో కారులో ఉన్న ఆరుగురిలో నలుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. మృతుల్లో భార్యాభర్తలు వారి కుమార్తెలు ఉన్నట్లుగా సమాచారం. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారులో నుంచి మృతదేహాలను వెలికితీశారు. అదేవిధంగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

# కొత్త రేషన్‌కార్డులపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన..!



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి**

కొత్త రేషన్‌కార్డుల జారీకి సంబంధించి విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ 150 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రజా పాలనలో స్వీకరించే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు.గతంలో రేషన్‌కార్డులను కొత్తవి చేర్చడం, పాతవి తీసేయడం జరుగలేదన్నారు. లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు రూపొందించాల్సి ఉందన్నారు. ఆశావహుల డేటా సేకరణ కోసమే దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఇప్పటికే పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే సైతం దరఖాస్తు చేసుకోవచ్చని.. అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజావాణిలో ఇప్పటి వరకు 25వేల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు.

# యూట్యూబ్‌లో ప్రధాని మోదీ రికార్డు..

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ కొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సబ్‌స్క్రైబర్ల సంఖ్య రెండు కోట్లు దాటింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాధినేతలు అత్యధిక సంఖ్యలో మోదీకి యూట్యూబ్ ఖాతాదారులుగా ఉన్నారు. ప్రభుత్వ యూట్యూబ్ ఛానల్‌లో ప్రధాని తన వీడియోలను పోస్టు చేస్తుంటారు. ఆ వీడియోలను సుమారు 450 కోట్ల మంది ఇప్పటికే వీక్షించారు. ప్రపంచ నేతల్లో ఎవరు కూడా ఆయన దరిదాపుల్లోలేరు.బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జెయిర్ బొల్సనారో సబ్‌స్క్రైబర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు. ఆయనకు 64 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఇక వ్యూస్ విషయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ రెండో స్థానంలో ఉన్నారు. ఆయన వీడియోలకు 22.4 లక్షల వ్యూస్ ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు 7.89 లక్షల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. టర్కీ అధ్యక్షుడు రిసెప్ తయిప్ ఎర్డగోన్‌కు 3.16 లక్షల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.యోగా విత్ మోదీ అన్న యూట్యూబ్ ఛానల్‌లో కూడా మోదీకి ఫుల్ క్రేజీ ఉంది. ఆ ఛానల్‌లో ఆయనకు 73 వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. రాహుల్ గాంధీ ఛానల్‌కు 35 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ప్రధాని మోదీ తన యూట్యూబ్ ఛానల్‌ను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు 2007లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో ఆయన పాపులారిటీ తగ్గలేదు.

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 128 | బుధవారం 27, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



వివరాలు 2లో..

## ఉస్మానియా ఆస్పత్రిలో ఇద్దరు రోగులు మృతి..

కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ

# మోడీతో రేవంత్ భేటి

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిశారు. ప్రధాని మోదీతో అరగంట పాటు సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు.

2లో



# పారిశ్రామిక ప్రగతికి కృషి



- ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సీఎం భేటి
- కొంగరకలాన్ ఉత్పాదక కేంద్రానికి కూడా సహకారం
- పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందిస్తాం
- రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచుతాం...
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఫాక్స్‌కాన్ సంస్థ తెలంగాణలో చేపట్టబోయే భవిష్యత్ ప్రాజెక్టులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొంగరకలాన్ ఉత్పాదక కేంద్రానికి కూడా సహకారం అందిస్తామని పేర్కొన్నారు.డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్‌కు చెందిన ప్రతినిధుల బృందం మంగళవారం కలిశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎస్ శాంతి కుమారి ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామన్నారు. పరిశ్రమల అభివృద్ధి, ఏర్పాటుకు కావాల్సిన అనుమతులు సులభంగా అందించడం తోపాటు, మౌలిక సదుపాయాలను కల్పిస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా ఉంచేందుకు కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు. 2023, డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వంతో ఫాక్స్కాన్ గ్రూప్ ఒప్పందం కుదిరింది. ఈ సంస్థ ప్రధానంగా ఆపిల్ ఐఫోన్లను తయారు చేస్తుంది. ఫాక్స్‌కాన్ ప్రధాన కస్టమర్లలో గూగుల్, జియోమి, అమెజాన్, అలీబాబా గ్రూప్, సీస్కో, డెల్, ఫేస్‌బుక్, సోని, మైక్రోసాఫ్ట్, నోకియా వంటి సంస్థలు ఉన్నాయి. చైనా, వియత్నాం, థాయ్‌లాండ్, మలేషియా, అమెరికా, యూరప్, భారత్ సహా 24 దేశాలలో ఫాక్స్కాన్ సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్నది. ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ తయారుచేసే వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా 1,00,000 ఉద్యోగాలను కల్పిస్తామనే హామీతో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపై సంతకం చేసింది. మొదటి దశలో, వచ్చే రెండేళ్లలో 25000 ఉద్యోగాలు కల్పించనున్నారు.



వివరాలు 2లో..

## కొవిడ్ న్యూ స్ట్రెయిన్ ప్రమాదకరం కాదు..

ఆందోళన వద్దు: ఢిల్లీ ఆరోగ్య మంత్రి

కరోనా న్యూ స్ట్రెయిన్ వేగంగా విస్తరిస్తుండటంపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న కొవిడ్ స్ట్రెయిన్ అంత ప్రమాదకరం ఏమీ కాదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# హిందూ క్షేత్రాలపై వివాదమెందుకు ?

కరీంనగర్, అక్షిత ప్రతినిధి :




కేరళకు అయ్యప్ప భక్తులు వెళ్లకుండా కుట్రలు చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. మంగళవార నాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...“అయ్యప్ప భక్తుల ఇబ్బందులు పాలకులకు కనిపించడం లేదా..?హిందూ క్షేత్రాలను ఎందుకు వివాదం చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని నాశనం చేసే కుట్రలు జరుగుతున్నాయి. తబ్లీగీ జమాత్‌ను ఇస్లామిక్ దేశాలు నిషేధించాయి. ఆ సంస్థని రాష్ట్రానికి ఎలా అనుమతి ఇస్తారు. కొవిడ్‌ను రాష్ట్రానికి తెచ్చిందే తబ్లీగీ జమాత్ సంస్థనే. తిరుపతిలో పులులు వస్తే భక్తులకు కర్రలు ఇస్తారా...? తిరుమలకు భక్తులు రాకుండా కుట్రలు చేస్తున్నారు” అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మేడిగడ్డ కుంగిపోవటం తెలంగాణకే తలవంపులు



- ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారు
- కాళేశ్వరం డిజైన్ చేశానని చెప్పుకున్న కేసీఆర్ ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు
- కనీసం కాలువలు కూడా తవ్వలేదు
- తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం
- మంత్రి కోమటి రెడ్డి

వివరాలు 2లో..



వివరాలు 2లో..

## విశ్వం ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటది

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## కొత్త రేషన్‌కార్డులపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన..!

వార్త 2లో



వివరాలు 2లో..

## వాహన దారులకు గుడ్ న్యూస్..

పెండింగ్ చలాన్ల ఆఫర్‌పై జీవో విడుదల

## ఇది చేతల ప్రభుత్వం.. మాటల ప్రభుత్వం కాదు

మంత్రి శ్రీధర్ బాబు



2లో..

కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని.. మాటల ప్రభుత్వం కాదని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు సచివాలయంలో ప్రజా పాలనపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ఈ నెల 28వ తేదీ నుంచి ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలపై ప్రభుత్వ అధికారుల దగ్గర విజ్ఞప్తులు తెలియజేయవచ్చని అన్నారు.

2లో..

## అయోధ్య రామాలయంలో 392 పిల్లర్లు

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మానవ హక్కులను మసి చేసిన మనుస్మృతి



వర్ణాశ్రమ ధర్మాన్ని మనుషుల మీద రుద్దడానికే మనుస్మృతి ఉనికిలోకి వచ్చింది. ఈ విషయం మనుస్మృతి లోని రెండవ శ్లోకంలోనే దాపరికం లేకుండా చెప్పారు. "కొందరు మహర్షులు ఒకరోజు మనువు దగ్గరికి వెళ్లి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే నాలుగు వర్ణాల గురించి చెప్పమని అడిగారట. మనువేమో భృగు మహర్షి చెప్తాడని వారిని పంపించారట. సమాజం మనుగడ సాఫీగా సాగడానికి మనుస్మృతి రాశారని ఎవరైనా చెబితే అది పెద్ద మోసం. మెజారిటీ ప్రజలను దోచుకొని మైనారిటీ జనం సుఖ భోగాలను అనుభవించడానికే మనుస్మృతి ఉనికిలోకి వచ్చింది. అలాగే మహిళలను అణచిపెట్టడానికి పనికొచ్చింది. ఆ స్మృతి ఒకరు రాసింది కాదు. తమ సుఖం కోసం బ్రాహ్మణులు వందల యేళ్లపాటు తమ ప్రక్షిప్తాలు జోడించారు. మెజారిటీ ప్రజలకు మానవ హక్కులను మృగ్యం చేసేది మనుస్మృతి. మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బాబా సాహెబ్ తన ఉద్యమ తొలినాళ్లలోనే మనుస్మృతిని బహిరంగంగా తగలబెట్టారు. 1927 డిసెంబర్ 25న, అంటే 96 ఏళ్ల క్రింతం మహద్ చెరువు పోరాటం సందర్భంగా దాన్ని దహనం చేశారు. మహద్ చెరువులోని నీటిపై దళితులకు కూడా హక్కు ఉందని చాటడానికి జరిగిన పోరాటమని మహర్లు, చంబార్లు, మాంగులతో పాటు అంటరానితనానికి వ్యతిరేకంగా కలిసి వచ్చే ఉన్నత కులాల వారినీ సమీకరించారు అంబేద్కర్. మహద్ సభలో మనుస్మృతిని తగలబెట్టాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించే బాధ్యతను ఒక బ్రాహ్మణుడికి అప్పగించారాయన. అప్పటికే ఆంగ్లేయుల పాలనలోని బొంబాయి శాసనసభ, ప్రభుత్వ వనరులను, స్థలాలను అంటరానివారితో సహా అందరూ ఉపయోగించుకోవచ్చన్న తీర్మానాన్ని ఆమోదించింది. అయినా బ్రాహ్మణులు ఇతర ఉన్నత కులాలవారు అడ్డుకున్నారు.

మనుస్మృతి దహనంతో మొత్తం భారతదేశ దృష్టిని అంబేద్కర్ ఆకర్షించారు. ఆయన ఉద్యమాన్ని, ఆలోచనలను లెక్కచేయని పత్రికలు దహనం తర్వాత అంబేద్కర్‌పై కాలు దువ్వి కయ్యానికి దిగాయి. తమ సంపాదకీయాల్లో ఎడాపెడా తిట్టేశాయి. ఆ తిట్లు అంటరానితనానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం పాలిట వరాలయ్యాయి. అంబేద్కర్ ఉద్యమం గురించి కొత్తగా చాలా మందికి తెలిసొచ్చింది. ఆ ఉద్యమంపై నిప్పులు చెరిగిన పత్రికలకు అంబేద్కర్ తన "బహిష్కృత్ భారత్" పత్రికలో ఘాటైన సమాధానాలు ఇచ్చారు. వర్ణాశ్రమ ధర్మాన్ని మనుషుల మీద రుద్దడానికే మనుస్మృతి ఉనికిలోకి వచ్చింది. ఈ విషయం మనుస్మృతి లోని రెండవ శ్లోకంలోనే దాపరికం లేకుండా చెప్పారు. "కొందరు మహర్షులు ఒకరోజు మనువు దగ్గరికి వెళ్లి బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే నాలుగు వర్ణాల గురించి చెప్పమని అడిగారట. మనువేమో భృగు మహర్షి చెప్తాడని వారిని పంపించారట. సమాజం మనుగడ సాఫీగా సాగడానికి మనుస్మృతి రాశారని ఎవరైనా చెబితే అది పెద్ద మోసం. మెజారిటీ ప్రజలను దోచుకొని మైనారిటీ జనం సుఖ భోగాలను అనుభవించడానికే మనుస్మృతి ఉనికిలోకి వచ్చింది. అలాగే మహిళలను అణచిపెట్టడానికి పనికొచ్చింది. ఆ స్మృతి ఒకరు రాసింది కాదు. తమ సుఖం కోసం బ్రాహ్మణులు వందల యేళ్లపాటు తమ ప్రక్షిప్తాలు జోడించారు. మనుస్మృతిలో దేవుడు బ్రాహ్మణులకు నాలుగు నియమాలను విధించాడట. అధ్యయనం (నేర్చుకోవడం), అధ్యాపనం (నేర్పించడం), యజనం (యజ్ఞం చేయడం), యాజనం (యజ్ఞం చేయించడం). క్షత్రియునికేమో ధర్మబద్ధ పాలన, తనవారి సంరక్షణ, వైశ్యులకేమో వస్తు సేకరణ, ధనార్జన ధర్మంగా చెప్పారు. శూద్రుల విధి పై మూడు వర్ణాలకు సేవ చేయడమే అని నిర్దిష్టంగా నిస్సిగ్గుగా చెప్పారు. దానికి కారణం నాల్గవ వర్ణమైన శూద్రుల్లో పూర్తిగా అజ్ఞానం ఉంటుందని సిద్ధాంతీకరించారు. వారి శారీరక మానసిక స్థితిలోనూ అనేక దోషాలుంటాయని వర్ణం మార్చుకోవడం సాధ్యం కాదనీ చెప్తుంది. మరి పంచములు ఎలా వచ్చారో స్మృతి చెప్పదు. కాని శూద్రుల కంటే పంచములతో ఎంత అన్యాయంగా, అనాగరికంగా వ్యవహరించవచ్చో చెప్తుంది. మనుస్మృతి క్రీస్తు పూర్వం నుండే రాసిందే అయినా ఇప్పటికీ దాని ప్రభావం హిందూ సమాజంపై గాఢంగా ఉంది. స్త్రీలకు మనుస్మృతి ఆస్తి హక్కునిచ్చిందని, వరకట్నాలు కన్యాశుల్కాన్ని నిషేధించిందని, స్త్రీకి మళ్లీ చేసుకొనే అవకాశం ఉందని సంతానవతి అయిన భార్య బతికుండగా పురుషుడు మరో పెళ్లి చేసుకోవడాన్ని నిషేధించిందని చెప్తారు. ఆ హక్కులన్నీ ఎక్కడికి పోయాయి? వైద్యశాస్త్రం అభివృద్ధి చెందిన నేటి దశలోనూ సంతానం లేకపోవడానికి స్త్రీయే కారణం అన్న భావన అత్యధికుల్లో ఇప్పటికీ ఉండటానికి మనుస్మృతే కదా కారణం. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా: అంటే ఎక్కడ స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలు సంతోషిస్తారని అర్థం. మనుస్మృతిలో ఈ శ్లోకం ఉన్న మాట నిజం. అదే సమయంలో స్త్రీ బాల్యంలో తండ్రి సంరక్షణలో, యవ్వనంలో భర్త సంరక్షణలో, ముసలితనంలో పుత్రుడు లేదా బంధువుల సంరక్షణలో ఉండాలి. స్త్రీ స్వతంత్రంగా ఉండటానికి వీల్లేదన్న (నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి) శ్లోకం కూడా మనుస్మృతి లోనే ఉంది కదా? స్త్రీ మాత్రమే కామ పీడితురాలు అయినట్లు చెప్పే శ్లోకాలు కూడా మనుస్మృతిలో ఉన్నాయి. అనేక చోట్ల స్త్రీలపై ఆంక్షలు విధించి, ఈ ఒక్క శ్లోకంతో పాప పరిహారం పొందాలంటే ఎలా చెల్లుతుంది? తండ్రి, సోదరులు తనను ఎవరికి అప్పగిస్తారో అతనికి జీవితాంతం స్త్రీ సేవలు చేయాలి. అతను చనిపోతే మళ్లీ పెళ్లి చేసుకోరాదు. భర్తను ఆదరిస్తే అతను పరలోకంలో కూడా స్త్రీకి సుఖాన్నిస్తాడు. దురాచారి, స్త్రీ లోలుడు సుగుణాలు లేని భర్తను కూడా ఆదరించాలి. అంటే ఆ బాపతు పరలోకంలో కూడా వదలడన్న మాట. మంత్రాలోచన సమయంలో వికలాంగులను, వృద్ధులను మ్లేచ్ఛులను, స్త్రీలను అక్కడి నుండి పంపించాలని మనుస్మృతి చెప్తుంది. అప్పులకు సంబంధించి ఒక స్త్రీ మరో స్త్రీకి సాక్ష్యంగా ఉండవచ్చుట. ఇతర విషయాల్లో మంచి బుద్ధిగలవారైనప్పుటికీ స్త్రీలు సాక్ష్యానికి పనికిరారట. ఎందుకంటే వారు చపల చిత్తులని మనుస్మృతి చెప్తుంది కాని నిజానికి సంకల్ప శుద్ధి స్త్రీల్లోనే ఎక్కువ కన్పిస్తుంది. ముస్లింల్లోనూ ఇద్దరు స్త్రీ సాక్షులు ఒక పురుష సాక్షికి సమానమట.

## వెయ్యిమందిపై పేటీఎం వేటు ఏఐ, వ్యయ నియంత్రణ ఎఫెక్ట్




**న్యూఢిల్లీ,**

ఫిన్‌టెక్ దిగ్గజం పేటీఎం ఏకంగా వెయ్యి మందికిపైగా ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టడం, వ్యయ నియంత్రణ దిశగా వెళుతుండటంతో సేల్స్, ఇంజినీరింగ్ తదితర విభాగాల నుంచి పెద్ద ఎత్తున సిబ్బందిని సంస్థ తీసేసింది. 'మరింత ప్రభావవంతమైన కార్యకలాపాల కోసం మేము ఏఐ ఆధారిత ఆటోమేషన్‌కు బదిలీ అవుతున్నాం. దీనివల్ల ఆపరేషన్స్, మార్కెటింగ్‌ల్లో మా సిబ్బంది సంఖ్య కొద్దిమేర తగ్గుతున్నది. మేము ఆశించిన దానికంటే ఏఐతో పని సంతృప్తికరంగా ఉంటున్నది. 10-15 శాతం ఉద్యోగ ఖర్చుల్ని ఆదా చేయగలమనే భావిస్తున్నాం. పనితీరు బాగాలేని వారందర్నీ క్రమేణా తొలగిస్తాం' అని పేటీఎం అధికార ప్రతినిధి స్పష్టం చేశారు. కాగా, 2021లోనూ పేటీఎం 500 నుంచి 700 మంది పనితీరు బాగాలేని ఉద్యోగులను బయటకు పంపాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికానికిగాను రూ.292 కోట్ల నష్టాలను సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే.

## రూపాయికి ససేమిరా

న్యూఢిల్లీ, విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకునేదిశగా ఎగుమతులకు రూపాయిల్లో చెల్లింపులు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు పెద్దగా ఫలించడం లేదు. ముడి చమురు దిగుమతులకు భారత కరెన్సీని తీసుకునే సరఫరాదారులు దొరకడం లేదంటూ కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి తెలిపింది. అంతర్జాతీయ వాణిజ్య ప్రక్రియ ప్రకారం క్రూడాయిల్ దిగుమతి కాంట్రాక్టులు అన్నింటికీ యూఎస్ డాలర్ల రూపంలోనే చెల్లింపులు జరుగుతుంటాయి. అయితే భారత కరెన్సీని అంతర్జాతీయకరణ చేసేక్రమంలో దిగుమతిదార్లు రూపాయిల్ని చెల్లించేందుకు, ఎగుమతిదార్లు రూపాయిల్ని తీసుకునేందుకు రిజర్వ్‌బ్యాంక్ 2022 జూలై 11 నుంచి అనుమతులు మంజూరు చేసింది. క్రాస్‌బోర్డర్ చెల్లింపుల్లో రూపాయి పాత్రని పెంచేందుకు 18 దేశాలతో రూపాయిల్లో వాణిజ్యాన్ని సెటిల్ చేసేందుకు డజనకుపైగా బ్యాంక్‌లను ఆర్బీఐ అనుమతించింది. కొన్ని దేశాలతో జరిగే చమురుయేతర వాణిజ్యంలో రూపాయి మారకం కొంత విజయవంతమైనప్పటికీ, చమురు ఎగుమతిదారులు మాత్రం భారత కరెన్సీలో చెల్లింపుల్ని అంగీకరించడం లేదు. రూపాయిల్ని డాలర్లలోకి మార్పిడి చేసుకోవడానికి లావాదేవీ వ్యయాలు అధికంగా ఉండటం, (ఐఓసీ) వెల్లడించిందని మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు.

# ఆన్‌లైన్ ప్రపంచంలో అడుగడుగునా ముప్పే.. అందుకే ఈ జాగ్రత్తలు మస్ట్‌గా పాటించండి!

అరచేతిలోకి స్మార్ట్ ఫోన్ రావడంతోనే మన చుట్టూ ఉన్న ప్రపంచం అంతా డిజిటల్ రూపాన్ని సంతరించుకుంది. అందరాని అద్భుతాలెన్నో అందుబాటులోకి తెచ్చిన సాంకేతికత.. సమస్యలను సృష్టించడంలోనూ ముందుంటున్నది. ఆన్‌లైన్ ప్రపంచంలో అడుగడుగునా పొంచి ఉన్న ముప్పులను పసిగట్టకపోతే తిప్పలు తప్పవు. పేమెంట్ గేట్ వేలోకి కులాసాగా వెళ్లిన వారంతా అంతే దిలాసాగా బయటికి రాలేకపోతున్నారంటే.. ఆన్‌లైన్ ఎంత ప్రమాదకరంగా పరిణమించిందో అర్థం చేసుకోవచ్చు. మెసేజ్‌లతో మాయ చేస్తారు. కాల్‌తో కొంప ముంచుతారు. ఇ-మెయిల్‌తో ఇల్లు గుల్ల చేస్తారు. సైబర్ నేరగాళ్లు ఎంచుకున్న ఈ మార్గాలకు రకరకాల పేర్లు కూడా ఉన్నాయి. ఫోన్‌కాల్స్‌తో కాటేస్తే విషింగ్ అని, ఎస్సెమ్మెస్‌లతో బోల్తా కొట్టించడాన్ని స్మిషింగ్ అని, ఇ-మెయిల్‌తో బురిడీ కొట్టిస్తే.. ఫిషింగ్ అని పిలుస్తున్నారు. ఏ పేరుతో పిలిస్తేనేం.. సైబర్ మాయగాళ్ల టార్గెట్ అమాయకులే. వాళ్లు చేసే కాల్స్, పంపే సందేశాల బుట్టలో పడ్డామా అంతే సంగతులు! ఊరించే ఆఫర్లతో ఊడిపడే సందేశాన్ని చూసీ చూడగానే సంబురపడిపోయి ఆలోచించకుండా అందులో ఉన్న లింక్‌పై క్లిక్ చేస్తే ప్రమాదమే! ఇలా తలాతోకా లేని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లు ఓపెన్ చేసే వారి సంఖ్య 98 శాతం ఉండటం గమనార్హం. వీరిలో పది శాతం మంది అందులో ఉన్న లింక్ ఓపెన్ చేసినా సైబర్ మోసగాళ్ల పంట పండినట్టే!!

### బలహీనతే వారి బలం

నమ్మిన చోటే మోసానికి అవకాశం ఉంటుంది. స్కామర్ల సూత్రం కూడా ఇదే! మనుషుల సహజ స్వభావాలే వారి మోసాలకు ఊతమిస్తాయి. గుడ్డిగా నమ్మేవాళ్లనే ముందుగా టార్గెట్ చేస్తారు. భయస్తులు, నిర్లక్ష్యంగా ఉండేవాళ్లు, లోభులు ఇలాంటి వారు దొరికితే ముంచేదాకా వదిలిపెట్టరు. ఫ్రాడ్‌స్టర్లు.. 'మేం మోసం చేయడానికి వచ్చామ'ని చెప్పరు. ప్రొఫెషనల్స్‌గా మాట్లాడతారు. మీ అవసరాన్ని గుర్తించి.. దాన్ని సులభంగా నెరవేరుస్తామని నమ్మబలుకుతారు. అనుమానం రాకుండా మాటతీరుతో గారడి చేస్తారు. బ్యాంకు అధికారులుగానో, కస్టమర్ ఎగ్జిక్యూటివ్‌గానో మాటలు కలిపి ఖాతాలోని సొమ్మంతటను కాజేస్తారు. ఆఫ్‌లైన్ సందేశాలు, వాట్సాప్ మెసేజ్‌లతో కనికట్టు చేసి నిండా ముంచేస్తారు.

### మోసాలు రకరకాలు..

'మీ అకౌంట్‌లో రూ.3,00,000 క్రెడిట్ కావడానికి సిద్ధంగా ఉన్నాయి. కింద పేర్కొన్న లింక్ ద్వారా మీ వివరాలు పంపండి' అని సందేశం వస్తుంది. అప్పనంగా మూడు లక్షలు వస్తున్నాయి కదా అని లింక్ ఓపెన్ చేశారో.. మీ ఖాతా ఖాళీ అవుతుంది.

'ఫ్లాష్ ఫ్లాష్.. వెంటనే మీ కరెంటు బిల్లు కట్టండి.. గొప్ప రాయితీ పొందండి' అని ఊరించే సందేశం వస్తుంది. ఆఫర్ భలేగా ఉందని తొందరపడి లింక్ మీద వేలు పెట్టారో షాక్ కొట్టడం ఖాయం.

బ్యాంకు నుంచి వచ్చినట్టుగా కొన్ని ప్రొఫెషనల్ సందేశాలు వస్తుంటాయి. అకౌంట్ వివరాలు సహా జతచేస్తూ.. 'మీ ఖాతాను బ్లాక్ చేస్తున్నాం. ప్లీజ్ అప్‌డేట్ యువర్ పాన్ కార్డ్' అని లింకులు జతచేస్తారు. అకౌంట్ బ్లాక్ అవుతుందేమోనని తొందరపడి లింక్ ఓపెన్ చేసి, ఖాతా వివరాలు ఎంటర్ చేశారా.. అకౌంట్‌లో ఉన్న డబ్బులు కరిగిపోతాయి.

క్రెడిట్ కార్డు బిల్లు పెండింగ్ అంటూ సందేశాలు వస్తుంటాయి. పెండింగ్ బిల్ ఉంటే అఫీషియల్ యాప్ ద్వారా పే చేయాలి. సందేశాల్లోని లింకుల ద్వారా కడతామంటే.. ఇబ్బందులు పడతారు.

అన్నిటికన్నా ప్రమాదమైనది రొమాన్స్ స్కామ్. 'ఆర్ యూ ఫీలింగ్ అలోన్.. ఫర్ ఫ్రెండ్‌షిప్, డేటింగ్.. పార్ట్‌నర్ ఈజ్ వెయిటింగ్ ఫర్ యూ.. కాల్' అంటూ మాయ చేస్తారు. ఉచ్చులో చిక్కుకున్నారా.. బ్లాక్‌మెయిల్ చేసి కుచ్చుటోపీ పెడతారు.

లాటరీ వచ్చిందనీ నమ్మించి ముంచే సందేశాలు కొన్ని.. ఇలా రకరకాలుగా మోసాలకు పాల్పడుతూనే ఉంటారు. ఏ కాస్త ఏమరుపాటుగా ఉన్నా..నిండా ముంచేస్తారు.



## రూ.4.30 లక్షల కోట్లు

### పదేండ్లలో ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల అమ్మకం ద్వారా సమీకరించిన కేంద్రం

**న్యూఢిల్లీ,**

కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి ఇప్పటిదాకా దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో పెట్టుబడుల ఉపసంహరణల విలువ రూ.4,30,336 కోట్లుగా ఉన్నది. నిజానికి ఈ పదేండ్లలో సర్కారీ కంపెనీల్లో వాటాల అమ్మకం ద్వారా కేంద్రం సమీకరించాలనుకున్నది రూ.9,42,925 కోట్లు. అయితే ఉద్యోగ-కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత, ఆశించిన స్థాయిలో కొనుగోలుదారుల నుంచి స్పందన లేకపోవడం, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు ఇతరత్రా పరిస్థితులు అనుకూలించకపోవడంతో దాదాపు సగానికే పరిమితం కావాల్సి వచ్చింది.

**టాటాల చేతికి..**

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణే ధ్యేయంగా అడుగులేసిన మోదీ సర్కారు.. ఎయిర్ ఇండియా, ఎన్ఐఎన్ఎల్ తదితర కంపెనీలను అమ్మేసి తమ పంతం నెరవేర్చుకున్నది. అయితే ప్రభుత్వ అధీనంలో నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఎయిర్ ఇండియా, నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఎన్ఐఎన్ఎల్)లను టాటా గ్రూప్ చేజిక్కించుకోగా, ఇప్పుడవి నిలకడగా రాణిస్తూ లాభాల బాట పడుతుండటం గమనార్హం. నిరుడు జూలైలో రూ.12,100 కోట్లకు ఎన్ఐఎన్ఎల్‌ను



టాటా స్టీల్ లాంగ్ ప్రోడక్ట్స్ కొన్నది. అయితే ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో ఆ సంస్థ రూ.3,000 కోట్ల రెవిన్యూను సాధించడం విశేషం. ప్రభుత్వం పట్టించుకోక పాములు, తేళ్లకు ఆవాసమై.. చెట్ల మధ్య తుప్పు పట్టిపోయిన యంత్రాలతో కళావిహీనంగా మారిన ఎన్ఐఎన్ఎల్ ప్లాంట్‌ను కేవలం 90 రోజుల్లోనే టాటాలు పునరుద్ధరించడం కొసమెరుపు.

**ఆర్ఐఎన్ఎల్, ఐడీబీఐ..**

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్ లేదా వైజాగ్ స్టీల్), ఐడీబీఐ అమ్మకాలు కేంద్ర ప్రభుత్వానికి సాధ్యపడట్లేదు. ఆశించిన స్థాయిలో ఆదరణ లేకున్నా ఎయిర్ ఇండియాను ఎలాగోలా అమ్మేసిన మోదీ సర్కారుకు.. వైజాగ్ స్టీల్ విక్రయం విషయంలో కార్మికుల నుంచి భారీగా నిరసన సెగ తాకుతున్నది. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇక ఆ సంస్థ జోలికి మోదీ సర్కారు వెళ్లదనే అనుకోవచ్చు. అలాగే ఐడీబీఐ బ్యాంక్ సేల్ విషయంలోనూ చివరకు ప్రభుత్వ రంగ సంస్థ ఎల్ఐసీ సాయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ బ్యాంక్ ప్రైవేటీకరణకు ప్రభుత్వ నిబంధనలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అనుమతులు అడ్డంకిగా ఉంటున్నాయి. దీంతో ఇప్పుడప్పుడే ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ కూడా లేనట్టేనన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

# మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

వ్యవసాయ శాఖ మంత్రి ఖమ్మం శాసన సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు ని ఖమ్మం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గుంటూరులో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశాలను జయప్రదం చేయండి

**–కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**




ఖమ్మం/ అక్షిత బ్యూరో :

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలోఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశం గుంటూరు లో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ వ్యవస్థాపక అధ్యక్షులు జున్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ని ఆహ్వానించినారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తానని కమిటీల పేరుతో మాదిగలను మోసం చేసిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొన్న జరిగినటువంటి శీతాకాల సమావేశాల్లో ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా యావత్ మాదిగ జాతిని మోసం చేసిన కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పటానికే ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 28వ తేదీన గుంటూరు పట్టణం అంబేద్కర్ భవన్లో అన్ని రాష్ట్రాల మాదిగ ప్రతినిధులు తో కలిసి జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల సభ్యుల పాత్ర ఎంతో కీలకం: ఎమ్మెల్యే....

మేడ్చల్, అక్షిత బ్యూరో :

కుత్బుల్లాపూర్ లోని మంగళవారం ఎమ్మెల్యే తన కార్యాలయం వద్ద 125.గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన నూతన సంక్షేమ సంఘం పాలకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ లెనిన్ నగర్ కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతన సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ నూతన అద్యక్షులు తారా సింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి, కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, వనం సాంబరాజు, బసవరాజ్ పటేల్, రామ్, నరసయ్య, రవీందర్ రెడ్డి, శివ నాయక్, భాస్కర్. ముదిరాజ్, థౌర్య నాయక్, నాగరాజు, శ్రీను, అంజిరెడ్డి, దామోదర్, సతీష్, ఎల్లేష్, వినయ్, కిషన్, లడ్డు తదితరులు పాల్గొన్నారు..



# పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించేందుకే ప్రజా పాలనా



**–రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ఖమ్మం/ అక్షిత బ్యూరో :





ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమ అమలుకు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో మంత్రులు ప్రజా పాలన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 28 నుండి, జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టనున్నట్లు అన్నారు. పేద ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పథకాలు అమలుజేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. పేద వారినుండి వచ్చే ప్రతి దరఖాస్తుకు సానుకూలంగా స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలని పరిధికి మించితే మంత్రుల దృష్టికి తేవాలని అన్నారు. గత పదేండ్లలో రాష్ట్రంలో పేదవారికి ఇల్లు రేషన్ ఆరోగ్యశ్రీ ఉద్యోగాలు ఇవ్వలేక పోయామన్నారు. ప్రజా పాలనలో గ్రామ సభలు చేపట్టి సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించాలన్నారు. మహిళలకు ఫ్రీ బస్ ప్రయాణం ఎంతో మంది మహిళలకు పనులకు వెళ్లడానికి స్వంత అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంచి అమలు చేస్తున్నాం అన్నారు. 100 రోజులలోపే హామీలన్ని అమలు చేస్తామన్నారు. ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో పేదలు గిరిజనులు ఎక్కువగా ఉంటారని బాధ్యతగా సంయమనంతో టీమ్ గా విధులు నిర్వర్తించాలని అధికారులు 18 గంటలు కష్టపడాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 6 గ్యారంటీలు సంక్షేమ పథకాలు అమలుచేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యమని తెలిపారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి బాగు లేనప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. ప్రజా పాలన పై అధికారులు స్పష్టత రావాలని కార్యక్రమం బాగుగా జరిగిందనే కీర్తి పొందాలని అన్నారు. గ్రామ మండల స్థాయిలో మంచిగా పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని ప్రభుత్వానికి అధికారులు రెండు కళ్ళని ప్రభుత్వం పాలసీలు చేస్తే అమలు బాధ్యత అధికారులదని అన్నారు. పథకాలు అర్హులకు అందినప్పుడే అధికారులకు తమ విధుల పట్ల సంతృప్తి కలుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి స్వీకారం చుట్టిందని డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ మునిసిపాలిటీ లోని ప్రతీ వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. గ్రామ సభల షెడ్యూల్ ముందస్తుగా తెలియజేయాలని ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి 100 మందికి ఒక కౌంటర్ నీడ కొరకు షామియానా త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అధికారులు సమిష్టిగా కృషి చేస్తేనే మంచి ఫలితం ఉంటుందని అధికారులు బాధ్యతగా తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ఉదయం 8 గంటల నుండి మ. 12 గంటల వరకు మ. 12 గంటల నుండి సా. 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో ప్రజా పాలన సభలు నిర్వహిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాల్లో 481 గ్రామ పంచాయతీలు, 4 మునిసిపాలిటీల్లో 114 వార్డులు ఉన్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా టీములు ఏర్పాటు చేసి, కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డా. వినీత్ మాట్లాడుతూ ప్రజా పాలన సభలకు బందోబస్తు చేపట్టనున్నట్లు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. సభలలో క్యూల నిర్వహణలో వయోవృద్దులు దివ్యా%శీ%గులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లో 589 గ్రామ పంచాయతీలు 4 మునిసిపాలిటీల్లో 125 వార్డులు ఉన్నట్లు తెలిపారు. 59 బృదాలు ఏర్పాటు చేసి రోజుకు రెండు షిఫ్టుల్లో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వార్డుల్లోని అన్ని కుటుంబాలని కవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖమ్మం జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్ నగర మేయర్ పునుకొల్లు నీరజ ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్ జైన్ శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్ భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్లు డా రాంబాబు మధుసూదన్ రాజు ఉమ్మడి జిల్లా వివిధ శాఖల అధికారులు నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు తహశీల్దార్లు ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో తుమ్మలకు ఘన సన్మానం



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ నాయకులు బోమ్మిడి శ్రీనివాస్ అఖిల భారత యాదవ మహాసభ కార్యదర్శి వీర్ల వరప్రసాద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మంత్రి క్యాంపు కార్యాలయంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బోమ్మిడి శ్రీనివాస్ తన చేతుల మీదుగా తయారుచేసిన తుమ్మల చిత్ర కళాఖండమును తుమ్మలకు బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కురుమ యాదవులు మాట ఇస్తే మాట మీద నిలబడతారని గత ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినప్పటికీ ఇటీవల జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా యాదవ కురుమలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ను ఇచ్చి గెలిపించారని వారిని తప్పక కాంగ్రెస్ పార్టీ గుర్తుపెట్టుకుంటుందని వారి ఆశయాలు కోరికలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా బీసీ వర్గాలను ప్రోత్సహించి ఆదరించే మహా వ్యక్తి తుమ్మల అని ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి విషయంలో నలుమూలల తుమ్మల మార్క్ కనబడుతుందని చిన్న పల్లెటూరులో కూడా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. గొర్రెల పంపిణీ పథకం కొరకు డీడీలు తీసి ఉన్న లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయలు నేరుగా వారి అకౌంట్లోకి బదిలి చేయాలని మల్లి బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్ దుబాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో ఘనంగా సీపీఐ 99 వ వ్యవస్థాపక దినోత్సవం...!

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్...!!**

జనగామ, అక్షిత ప్రతినిధి:




జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గొడవటూరు, ఆలింపుర్, నాగిరెడ్డి పల్లి, పోచ్చన్నపేట , తదితర గ్రామాలతో పాటు, బచ్చన్నపేట మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల నిర్మాణ బాద్యులు కా/ మంగలపల్లి జనార్దన్ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమనికి మండల కార్యదర్శి బంటు పాండు అధ్యక్షత వహించగా జనార్ధన్ హాజరై మాట్లాడుతూ భారత్ దేశంలో మొట్ట మొదట సీపీఐ 1925 డిశంబర్ 26 న వ్యవస్థాపించబడి నేటికి 99 సం లు అని సీపీఐ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో 29 రాష్ట్రాలలో దాదాపు కోటి సభ్యత్వం కలిగి ఉంది అని సీపీఐ ఆవిర్భావం నుంచి స్వాతంత్ర్య పోరాటం లో ప్రధాన భూమిక పోషించింది. స్వాతంత్ర్య తదుపరి భూసంసాకరణ చట్టం అమలుకు తదుపరి భూస్వామ్య ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పది లక్షల ఎకరాల భూమి పంచి నిజాం నవాబు నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా, భూమి కొరకు భుక్తి కొరకు వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాటాలు నిర్వహించి సువర్ణ అక్షరాలా తో లికించబడి ప్రజాపోరాటాలే కొనసాగిస్తూ, నాటి నుండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దృష్టి కి తెచ్చి ఎన్నో పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని, సీపీఐ జాతీయ స్థాయిలో తీర్మానం చేసి ప్రత్యక్ష పోరాటాలు చేసి 2000 సం లో వరంగల్ డిక్లరేషన్ చేసింది నేటికి ప్రజాసమసియాల పరిస్కారంగా! ముందుకురా!! ఈ కార్యక్రమంలో ఐలయ్య, పొన్నమైన బాల్ రాజు, ఉమ్మెంతల వెంకట్ రెడ్డి, రాపల్లి శాంతయ్య, సుద్దాల యాదగిరి, ప్రతాప్ రెడ్డి, మల్లెం రమేష్, బండి కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు స్కైలాబ్ నాయక్ ను ఆశీర్వదించిన మాజీ మంత్రి జానారెడ్డి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

ఇటీవల వివాహం చేసుకున్న నూతన వధువరులైన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ ను మాజీ హెూంమంత్రి, సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి ఆశీర్వదించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ ఇంటికి వచ్చి నూతన జంటను అభినందించి నూరేళ్ళు సుఖాసంతోషాలతో ఉండాలని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమలో మాజీ శాసన మండలి చీఫ్ వీఫ్ ధీరావత్ భారతీ రాగ్యా నాయక్, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. దశరథనాయక్, పిసిసి మాజీ సభ్యులు రామలింగయ్య యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి, రవి తేజ, అశోక్, దేవ్ సింగ్, సందీప్ పాల్గొన్నారు.

# సిఎల్పీ మాజీ నేత జానారెడ్డిని సన్మానించిన రైస్ మిల్లర్లు



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అసోసియేషన్ భవనంలో సిఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బి.వెంకటరమణ చౌదరి బాబి, బండారు కుశలయ్య, రేపాల మధుసూదన్, కెఎన్. ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైద సంజీవరెడ్డి, పైడిమర్రి నరసింహారావు, ఆర్. జగ్గారెడ్డి, మిల్లర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# దుప్పట్లు పంపిణీ

వాజేడు అక్షిత న్యూస్




ములుగు జిల్లా వాజేడు మండల మురుమూరు గ్రామపంచాయతీలో గల మురుమూరు గ్రామంలో 20 మందికి కాపెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్. లుదు రాజు ఆదేశాల మేరకు నిరుపేద కుటుంబాలకు 20 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు మండల కో ఆర్డినేటర్ జీ.రమేష్. మురుమూరు క్లస్టర్ యానిమేటర్. సిహెచ్. రమాదేవి. కృష్ణాపురం క్లస్టర్ పి స్వరూప. ప్రసాదు ఎడ్జెల్లపల్లి క్లస్టర్. సిహెచ్. భాస్కర్. గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# అందరి కోసం.. ఆవిష్కరణలు




సాంకేతికత.. మార్పు సంకేతం. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది.నాలుగు ఉద్యోగాలు పోయినా, నలభైమందికి కొత్తగా ఉపాధి లభిస్తుంది. జీవితాలు మెరుగుపడతాయి. ఆ ఆలోచనలు మరిన్ని కొత్త ఆలోచనలకు స్ఫూర్తినిస్తాయి.ఏటా డిసెంబర్‌లో అంతర్జాతీయ ఆంగ్ల పత్రిక 'టైమ్' ఆ ఏడాది సమాజాన్ని అపారంగా ప్రభావితం చేసిన ఆవిష్కరణల జాబితాను ప్రకటిస్తుంది. ఈసారి కూడా తాజా సంచికలో రెండొందల ఆవిష్కరణలను పరిచయం చేసింది. వీటిలో మన రోజువారీ జీవితాన్ని, పనిని, ఆలోచనలను మెరుగుపరిచేవే ఎక్కువ. త్వరలో 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న సందర్భంగా.. అందులోంచి ఓ ఇరవైనాలుగు ఆవిష్కరణల సంక్షిప్త పరిచయం.

### స్మార్ట్ లుక్ ఇ- బైక్

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏసర్ 'ఈబీఐ' పేరుతో మొట్టమొదటి ఎలక్ట్రిక్ సైకిల్‌ను అభివృద్ధి చేసింది. ఈ రెండు చక్రాల బండి ప్రత్యేకతలు అనేకం. మనం ఎక్కడైనా నిలిపి వెళ్తే దానంతట అదే లాక్ చేసుకుంటుంది. ఒకవేళ దొంగతనం జరిగినా.. దీనికి అనుసంధానంగా ఉండే జీపీఎస్ వ్యవస్థ ఇట్టే పట్టేస్తుంది. సైకిల్ ఎక్కడుందో తెలుసుకోవడం చిటికెలో పని. గ్రీజుతో కూడిన చైన్‌కు బదులుగా కార్బన్ బెల్ట్ వాడారు. దీని బ్యాటరీ స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ చార్జర్‌గానూ పనికొస్తుంది. ప్రత్యేకంగా అమర్చిన సెన్సర్లు మనం పెడల్ తొక్కే బలాన్ని, వెళ్తున్న ప్రాంతం ఎత్తును అర్థం చేసుకుంటాయి. సాఫీగా సాగిపోవడానికి దానంతట అదే శక్తిని సర్దుబాటు చేసుకుంటుంది. గేర్లు లేకపోవడం ఓ ప్రత్యేకత.

### అమ్మకడుపు చల్లగా..



వైద్యపరమైన, నైతికమైన పరిమితుల కారణంగా.. తల్లి గర్భంలో పిండం రూపొం దుతున్న తొలివారాల్లో దాని అభివృద్ధి క్రమం గురించి కచ్చితంగా తెలుసుకోలేం. ఈ సవాలును అధిగమించడానికి.. ఇజ్రాయెల్‌కు చెందిన వైజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జీవశాస్త్రవేత్త జాకబ్ హన్నా బృందం.. పిండం తొలిదశకు సంబంధించిన నైవ్ మూలకణాలను సేకరించి వాటిని ప్రత్యేకమైన రసాయనాలతో శు ద్ధిచేసింది. వాటిని పిండాల్లో కనిపించే నాలుగు రకాల కణాలుగా మార్చింది. వీటిలో ఒక కణం వెంటనే మానవ పిండంగా రూపాన్ని సంతరించుకుందట. దాన్ని పరిశోధకులు 14 రోజులపాటు ఎదిగేందుకు వీలు కల్పించారు. ఈ ప్రక్రియ సంతాన సఫలత, గర్భం నిలవకపోవడం తదితర విషయాల గురించి తగినంత సమాచారం ఇచ్చిందట. ఇలాంటి పరిశోధన చేయడం ఇదే మొదటిసారి.

### డ్యాన్సింగ్ లైట్స్

గృహాలంకరణలో ఎల్ఈడీ పట్టీ లైట్లు విడదీయరాని భాగమైపోయాయి. కానీ జనరల్ ఎలక్ట్రిక్ (జీఈ) రూపొందించిన సింక్ డైనమిక్ ఎఫెక్ట్స్ నియాన్ షేప్ స్మార్ట్ లైట్లు మాత్రం వీటికి భిన్నమైనవి. ఈ నియాన్ రోప్ లైట్లలో మైక్రోఫోన్లు అమర్చారు. దీంతో సంగీతానికి అనుగుణంగా ఈ లైట్లు స్పందిస్తాయి. దీనివల్ల లైట్ షో.. మరింత సందడిగా మారుతుంది. గదుల అలంకరణలో జీవం ఉట్టిపడుతుంది.

### లైట్స్.. కెమెరా.. యాక్షన్

సినిమా తీయడానికి ఉపయోగించే అత్యాధునిక కెమెరా ఖరీదు లక్ష డాలర్ల (సుమారు కోటి రూపాయలు)కు పైగానే ఉంటుంది. దీనికి భిన్నంగా ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు గారెత్ ఎడ్వర్డ్స్ ఇటీవల విడుదల చేసిన సై-ఫై ఎపిక్ చిత్రం 'ద క్రియేటర్'ను ప్రధానంగా సోనీ ఎఫ్ఎక్స్3 కెమెరాతో తీశాడు. దీని ఖరీదు 4,000 డాలర్ల లోపే. అయితేనేం, హై ఎండ్ కెమెరాకు నాణ్యతలో దీటుగా నిలుస్తుంది. ప్రేక్షకులు కూడా ఈ తేడాను పసిగట్టలేరు. ఎఫ్ఎక్స్3 కెమెరా తేలికగా, చేతిలో ఇమిడిపోయేలా ఉంటుంది. ఇక దీని శక్తి అంతా కాంతిని గ్రహించడంలోనే ఉంటుంది. ఈ లక్షణం కారణంగానే ఎడ్వర్డ్స్ రాత్రి వేళల్లో కూడా అదనపు వెలుతురు అవసరం లేకుండానే 'ద క్రియేటర్' చిత్రాన్ని మలచాడు. 'ఇక మీరు వెన్నెలలో కూడా సినిమా తీయగలరు' అని ఎఫ్ఎక్స్3 గురించి ఎడ్వర్డ్స్ కితాబిచ్చాడు.

### ఆఫీస్ యోగా

కొవిడ్ తర్వాత ఆఫీసు పని ఇంటినుంచే రిమోట్‌గా జరుగుతున్నది. ఈ క్రమంలో మనం వాడే కంప్యూటర్ కూడా మార్పులు చేసుకుంటున్నది. లెనోవో యోగా బుక్ 9ఐ అలాంటి చేర్పులతో వచ్చిందే. దీని తయారీకి మూలం ఓ కాఫీ షాప్ కావడం గమనార్హం. మాట్లాడుకోవడానికి కాఫీ దుకాణానికి వచ్చినవాళ్లు తమ ల్యాప్‌టాప్‌లను రకరకాల భంగిమల్లో వాడాల్సి వచ్చేది. కీబోర్డ్ చిన్నగా ఉండటంతో ఆ పని ఇబ్బందిగా ఉండేదని 'యోగా బుక్' రూపశిల్పుల్లో ఒకరైన బ్రయాన్ లియోనార్డ్ అంటారు. ఇక 13.3 అంగుళాల కొలతతో రెండు తెరలు కలిగిన లెనోవో యోగా బుక్‌ను నాలుగు రకాలుగా వాడుకోవచ్చు. సంప్రదాయ పర్సనల్ కంప్యూటర్, ట్యాబ్, టెంట్ పొజిషన్, నిల్చున్నట్టుగా%ొ% ఇలా నాలుగు రకాలుగా సర్దుబాటు చేసుకోవచ్చు. పైగా ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఓఎల్ఈడీ రెండు తెరల ల్యాప్‌టాప్ కావడం విశేషం. ఒంటి చేత్తో రెండు తెరల మీద యాప్స్‌ను వాడుకో
గలగడం దీని ప్రత్యేకత.

### సరికొత్తగా దంతధావనం

శారీరక లోపాలు ఉన్నవాళ్లకు పళ్లు తోముకోవడం, నోరు శుభ్రం చేసుకోవడం కొంత కష్టమైన పనే. అంతేకాదు, దంతక్షయం 88



శాతం మందికి తీవ్ర సమస్యగా పరిణమించింది. 20 ఏండ్లకు పైగా దంత సంరక్షణ పరిశ్రమలో పని చేస్తున్న స్టీఫెన్ ముల్లర్ ఈ విషయాన్ని గుర్తించారు. పరిష్కారం కోసం తీవ్రంగా ఆలోచించారు. ఆయన స్విట్జర్లాండ్‌కు చెందిన దంతాల ఆరోగ్య సంబంధమైన కంపెనీ క్యూరా ప్రాక్స్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు మార్కెట్‌లో వైబ్రేటింగ్ బ్రష్‌లు దొరుకుతున్నాయి. కానీ, వీటివల్ల నోరు మూలమూలలా శుభ్రం చేసుకోవడం సాధ్యం కావడం లేదు. దీన్ని సవరించేందుకు క్యూరాప్రాక్స్ కొత్తగా సాంబా రొబోటిక్ టూత్‌బ్రష్‌ను తీసుకొచ్చింది. ఆంగ్లాక్షరం 'యు' ఆకారంలో ఉండే ఈ బ్రష్‌లో మొత్తం 12,900 మెత్తటి బ్రిసిల్స్ ఉంటాయి. ఇవి దంతాల మూలల్లోకి వెళ్లి నోటిని శుభ్రం చేస్తాయి. అలా నోటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి..

### నగరంలో నడక.. వేగంగా

బ్యాటరీతో నడిచే షిఫ్ట్ రొబోటిక్ మూన్ వాకర్స్ మిమ్మల్ని మరింత వేగంగా, ఇంకొంత సులువుగా నగరమంతా తిప్పేస్తాయి. అలా అని ఇదేం స్కేటింగ్ కాదు. మన అవసరానికి అనుగుణంగా వేగాన్ని మార్చుకునేందుకు వీలున్న వాకర్లు. వీటిలోని సెన్సర్లు కృత్రిమమేధతో పనిచేస్తాయి. మెట్లు ఎక్కేటప్పుడు ఈ బూట్ల చక్రాలు వాటికవే లాక్ అయిపోతాయి. వీటి పనితనాన్ని అమెరికాలోని పిట్స్‌బర్గ్, బాల్టిమోర్, న్యూయార్క్, వాషింగ్టన్ నగరాల్లో పరీక్షించారు. సాధారణ నడక కంటే 250 శాతం వేగంగా.. అంటే, గంటకు 7 మైళ్ల (సుమారుగా 11 కిలోమీటర్లు) స్పీడులో ప్రయాణించవచ్చు. అదీ ఏ మాత్రం అలసట లేకుండానే.

### సురక్షితమైన స్మార్ట్‌ఫోన్

పిల్లలకు కూడా స్మార్ట్‌ఫోన్ హస్తభూషణం అయిపోయింది. ఇక తల్లిదండ్రులేమో తమ పిల్లలు ఏమైపోతారో అని భయపడుతూ ఉంటారు. టీనేజీ పిల్లలు, నవ యువత కోసం బార్క్ టెక్నాలజీస్ సంస్థ ఓ పరిష్కారంతో ముందుకొచ్చింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్‌తో పనిచేసే ఈ స్మార్ట్‌ఫోన్లు తల్లిదండ్రుల నిఘాలో ఉంటాయి. ఇందులోని అల్గారిథం పిల్లల ఫోన్లకు వచ్చే సామాజిక మాధ్యమాల పోస్టులు, ఇతర అవాంఛనీయమైన అంశాలను పర్యవేక్షిస్తుంది. మిగిలిన వాటిలా కాకుండా 'మా సాఫ్ట్‌వేర్ పిల్లల ఫోన్లలోనే ఉన్నందువల్ల తల్లిదండ్రులు నిశ్చింతగా ఉండొచ్చు' అని భరోసా ఇస్తారు బార్క్ టెక్నాలజీస్ చీఫ్ పేరెంట్ అధికారి
టైటానియా జోర్డాన్.

ఇన్సులిన్ కచ్చితత్వంతో




రోజూ కొన్ని లక్షల మంది మధుమేహ రోగులు ఇంజెక్షన్ రూపంలో ఇన్సులిన్ తీసుకుంటారు. అయితే వీరికి డోసేజీ విషయంలో కచ్చితత్వం ఉండదు. పైగా సరిగ్గా సరైన మోతాదు అంటే కష్టం కూడా. కొంచెం అటూ ఇటుగా ఉంటుంది. బీటా బయోనిక్స్ సహ-వ్యవస్థాపకుడు ఎడ్ డామియానోకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఆయన కొడుకు డయాబెటిస్ పేషెంట్. సరైన సమయంలో, సరైన మోతాదులో ఇన్సులిన్ ఇవ్వడం డామియానోకు కష్టంగా ఉండేది. దీని స్ఫూర్తిగా 20 ఏండ్లపాటు శ్రమించి ఐలెట్ పేరుతో క్రెడిట్ కార్డు పరిమాణంలో ఉండే ఓ పరికరాన్ని తయారుచేశాడు. దీన్ని రోగి శరీరానికి అమర్చి ఉన్న ట్యూబ్‌కు అనుసంధానం చేస్తారు. ఇది ప్రతి ఐదు నిమిషాలకు ఓసారి రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పరిశీలిస్తుంది. అవసరమైనప్పుడు తగిన మోతాదులో ఇన్సులిన్‌ను సూక్ష్మమైన డోసుల రూపంలో విడుదల చేస్తుంది. దీనికి గత మే నెలలో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ఆమోదం కూడా లభించింది. ఇటీవల మెడికేర్ అండ్ మెడికెయిడ్ అనుమతులు కూడా లభించాయి.

పని ప్రదేశాల్లో భద్రత

ప్రతి ముగ్గురిలో ఒక మహిళ తన జీవితకాలంలో ఏదో ఓ సందర్భంలో లైంగిక హింసను ఎదుర్కొంటుంది. షీస్ బర్డీ సంస్థ ఆ సవాలుకు జవాబు వెదికింది. ఈ కంపెనీ కీ చెయిన్ పరిమాణంలో వ్యక్తిగత భద్రత అలారం జోడించిన బర్డీ ప్లస్‌ను రూపొందించింది. దీనికి ఓ చిన్నపాటి బటన్ ఉంటుంది. నొక్కితే చాలు సైరన్ మోగుతుంది. అలా విపత్కర పరిస్థితుల్లో సాయం అందుకోవచ్చు.

### సుస్థిరమైన పాదరక్షలు

జెలర్‌ఫీల్డ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో), సహ వ్యవస్థాపకుడు కార్నీలియస్ స్మిత్‌కు భారీ లక్ష్యాలే ఉన్నాయి. వాటిలో 'భూమ్మీద ప్రతి ఒక్కరికీ పూర్తిగా రీసైకిల్ చేయగలిగే 3డీ ప్రింటెడ్ షూస్ అందించాలి' అనేది ఒకటి. కొనుగోలు దారులు తమ పాదం సైజును స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేసి జెలర్‌ఫీల్డ్ సంస్థకు పంపితే చాలు. దీని ఆధారంగా మన పాదాల సైజును బేరీజు వేసి.. షూస్ తయారు చేసిస్తారు. ప్రస్తుతం వీరిదగ్గర 200 3డీ ప్రింటర్స్ ఉన్నాయి. ఈ షూస్ థర్మోప్లాస్టిక్ పాలియూరేథేన్ అనే మెటీరియల్‌తో తయారవుతాయి. దీని రీసైక్లింగ్ సులువు. మన అవసరం తీరిపోయాక ఆ పాత షూస్‌ను జెలర్‌ఫీల్డ్‌కు తిరిగి పంపించాలి. వాటిని మళ్లీ కొత్తవాటిగా రూపొందిస్తారు.

### జబర్దస్త్ జాకెట్

వర్షాకాలంలో జాగింగ్‌కో, ఆఫీసుకో బయల్దేరుతున్నప్పుడు.. చినుకులబారిన పడకుండా ఉండటానికి రెయిన్ కోట్ (జాకెట్) ఓ పరిష్కారం. అయితే, వీటివల్ల గాలి ఆడదు. విపరీతంగా చెమట పడుతుంది. ఈ ఇబ్బందిని నివారించడానికి స్పోర్ట్స్ యాక్సెసరీస్ సంస్థ నైకి ఓ కొత్త తరహా జాకెట్‌ను అందుబాటులోకి తెచ్చింది. వానలో, జాగింగ్ సమయంలో శరీరం చెమట పట్టగానే దీనిలోని చిన్నచిన్న వెంట్స్ వెంటనే గుర్తిస్తాయి. వాటంతట అవే తెరుచుకుంటాయి. శరీరం చల్లబడగానే మూసుకుపోతాయి. జాకెట్ ఫ్యాబ్రిక్‌లో మీ ఒంటి తేమకు అనుగుణంగా ప్రతిస్పందించే ఫిల్మ్ ఉండటమే దీనికి కారణం. మన శరీరం పరిసరాలకు అనుగుణంగా ఉష్ణోగ్రతను బ్యాలెన్స్ చేసుకున్నట్టుగానే ఇదీ వ్యవహరిస్తుంది. ప్రస్తుతం స్త్రీల కోసం ఈ జాకెట్లు మార్కెట్‌లోకి వచ్చాయి. త్వరలోనే పురుషుల వేరియంట్లు కూడా దొరుకుతాయి.

### స్వచ్ఛమైన నీళ్లు

కలుషితమైన నీళ్లు తాగడం వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా పదిలక్షల మందికి పైగానే మరణిస్తున్నారు. ముఖ్యంగా కల్లోల ప్రాంతాల్లో, వరదలు, భూకంపాలు లాంటి ప్రకృతి విపత్తులు సంభవించే ప్రాంతాల్లో కలుషిత జలం కారణంగా చనిపోయే వారి సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. దీన్ని నివారించడానికి లైఫ్‌స్ట్రా సంస్థ నడుం బిగించింది. నీళ్లలోని బ్యాక్టీరియా, వైరస్, ఇతర పరాన్నజీవులను సమూలంగా నాశనం చేసే ఓ పరికరాన్ని రూపొందించింది. సుమారు 16 పౌండ్ల బరువుండే ఈ యంత్రాన్ని ఇండ్లలో నీటి సరఫరా వ్యవస్థకు అమర్చుకోవాలి. ఇందులోని హాలో ఫైబర్ ఫిల్టర్లు గంటకు 160 లీటర్ల నీటిని వడపోస్తాయి. 20 నానోమీటర్ల కంటే పెద్దవైన కణాలను ఈ ఫిల్టర్లు అడ్డుకుంటాయి. 'శరణార్థి శిబిరాలు, వరదలు, కార్చిచ్చులు ఎక్కువగా ఉన్నచోట నీళ్లను తేలికగా శుద్ధి చేసే పరికరాన్ని తయారు చేయాలనుకున్నాం. అనుకున్నట్టు విజయం సాధించాం' అంటాడు లైఫ్‌స్ట్రా చీఫ్ బ్రాండ్ ఆఫీసర్ టారా లుండీ.

గాలి లేని టైర్లు

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా 2020లో ఆంత్రప్రెన్యూర్ల కోసం ఓ కార్యక్రమం నిర్వహించింది. ఆ శిబిరానికి హాజరైన ఎర్ల్ కోల్, బ్రయాన్ యెన్నీ ఓ కొత్తరకం మిశ్రమ లోహం (అలాయ్) నిటినాల్ గురించి తెలుసుకున్నారు. చంద్రుడి మీద, అంగారకుడి మీద రోవర్లు తిరగడానికి నాసా ఈ లోహంతో తయారైన చక్రాలనే ఉపయోగించింది. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని కోల్, యెన్నీ గాలి అవసరం లేని సైకిల్ చక్రాలను అభివృద్ధిచేశారు. ఇద్దరూ కలిసి స్మార్ట్ టైర్ కోను స్థాపించారు. దీనికి కోల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో). యెన్నీ ముఖ్య సాంకేతిక అధికారి (సీటీవో). ఈ చక్రం తయారీలో ఉపయోగించిన ప్రధాన లోహం పేరు.. నిటినాల్. వచ్చే సంవత్సరం అందుబాటులోకి రానున్న ఈ చక్రం.. మార్కెట్‌ను గిరగిరా తిప్పడం ఖాయం. 'ఎప్పటికీ పంక్చర్ కాదు. మీ సైకిల్ జీవితకాలమంతా తిరుగుతూనే ఉంటుంది' అంటాడు కోల్. అయితే, చక్రం బయటి భాగంలో ఉండే రబ్బర్ తొడుగును మాత్రం అప్పుడప్పుడు మారుస్తూ ఉండాలి.

### కృత్రిమపాదం

ప్రమాదాల్లో కాళ్లు పోగొట్టుకున్న వారికి నడక నరకప్రాయం. కృత్రిమపాదాలు అందుబాటులో ఉన్నా వాటితో మెట్లెక్కడం అసాధ్యం. అచ్చంగా కాలినే పోలిన కృత్రిమపాదాలు ఇప్పటివరకు సైన్స్ కాల్పనిక రచనలు, సినిమాల్లో మాత్రమే కనిపిస్తాయి. అయితే, అమెరికాలోని ఉటా విశ్వవిద్యాలయం పరిశోధకులు ఓ మంచి కృత్రిమ పాదాన్ని సాకారం చేశారు. అసిస్టెంట్ సర్ టోమసో లెంజీ బృందం అచ్చం సహజమైన కాలును పోలి ఉండే బయోనిక్ కృత్రిమ పాదాన్ని అభివృద్ధి చేసింది. దీనితో నడవడంతోపాటు మెట్లు కూడా సులువుగా ఎక్కేయవచ్చు. ఈ బయోనిక్ పాదం అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదానికి ఎదురుచూస్తున్నది. లెంజీ బృందం ఒట్టోబాక్ అనే కృత్రిమ అవయవాల సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. 'ఈ పాదాల సాయంతో మరింత మంది వీల్‌చెయిర్ల నుంచి లేచి నడుస్తారు. సులభంగామెట్లెక్కుతారు' అని భరోసా ఇస్తాడు లెంజీ.

### సూపర్.. సెల్ఫ్ డ్రైవింగ్

డ్రైవర్ల అవసరం లేని వాహనాలు సాకారం అవుతున్నాయి. ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ అనుబంధ సంస్థ జూక్స్ ఈ దిశగా ఓ



ముందడుగు వేసింది. డ్రైవర్‌తో పనిలేని స్వయం చోదక వాహనాన్ని అభివృద్ధి చేసింది. డ్రైవర్ అవసరం లేదు కాబట్టి, స్టీరింగ్ వీల్, డ్రైవర్ సీటు లాంటివి లేకుండానే తిరుగుతుంది. అమెరికాలోని లాస్ వెగాస్, ఫోస్టర్ సిటీ నగరాల మధ్య ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ తరహా వాహనాన్ని జూక్స్ ఉద్యోగులను కూర్చోబెట్టి పరీక్షించారు. రోడ్ల మీద ఎదురయ్యే అన్ని రకాల పరిస్థితులను ఈ వెహికిల్ తట్టుకోగలదు. ఎక్కడైనా గందరగోళం తలెత్తితే.. మనుషుల సాయం తీసుకుంటుంది. సమీప భవిష్యత్తులో ఈ స్వయం చోదక వాహనసౌకర్యాన్ని లాస్‌వెగాస్, శాన్‌ఫ్రాన్సిస్కో నగరాల్లో అందుబాటులోకి తీసుకొచ్చేం దుకు జూక్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.

### ఇంట్లోనే చర్మ వైద్యం

డాక్టర్ పాల్ క్లేటన్ అనే వైద్యుడు 62 ఏండ్ల మహిళకు కార్టిలేజ్ పునర్నిర్మాణం కోసం స్వల్పస్థాయి లేజర్ చికిత్స చేస్తున్నారు. ఆ సమయంలో ఆమె కాలి చర్మం నవ యవ్వనంగా కనిపించింది. ఇదే ఆయనకు చేతిలోపట్టే లేజర్ గన్ తయారీకి ప్రేరణను ఇచ్చింది. ఈ లేజర్ గన్‌ను ఇంట్లోనే చర్మ సమస్యల చికిత్సకు ఉపయోగించుకోవచ్చు. రోజుకు ఓ పావుగంట దీన్ని ఉపయోగిస్తే ముఖం మీదున్న మచ్చలు, ఎర్రటి మొటిమలు (రోజాసియా), ముడతలు మటుమాయం అయిపోతాయి. ఈ లేజర్ గన్‌ను లైమా సంస్థ మార్కెట్‌లోకి తీసుకువచ్చింది. "500 మిల్లీవాట్ల లేజర్ మీ చర్మం మరింత కొలాజెన్‌ను ఉత్పత్తిచేసేలా చూస్తుంది" అంటారు లైమా వ్యవస్థాపకుడు లూసీ గాఫ్. ఈ లేజర్ గన్ మెడికల్ గ్రేడ్ ప్లాస్టిక్ తొడుగులో ఇమిడి ఉంటుంది. ఇంట్లో వాడుకునేందుకు వీలుగా ఉండే ఈ పరికరానికి అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదం లభించింది.

### డ్రీమ్‌ఫార్మ్ ఫ్లూసర్

నిమ్మ, బత్తాయి, నారింజ పండ్ల నుంచి పూర్తిగా రసం తీయడం కొంత కష్టమైన పనే. దీన్ని దృష్టిలో ఉంచుకుని నిమ్మ జాతి పండ్లనుంచి మొత్తంగా రసం పిండటానికి ప్రముఖ కిచెన్ వేర్ సంస్థ డ్రీమ్‌ఫార్మ్ సరికొత్త డిజైన్‌తో 'ఫ్లూసర్'ను తీసుకువచ్చింది. నిమ్మజాతి పండ్లను ఇందులో సగం చేసి ఉంచాలి. పండు లోపలినుంచి, బయటినుంచి ఒత్తిడి పడటంతో మామూలు స్క్వీజర్లతో పోలిస్తే రసం ఎక్కువగా తీసుకోవచ్చు. దీని హ్యాండిల్స్ పొడుగ్గా ఉంటాయి. దీంతో చేతుల బలం కూడా ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. పైగా గింజలను వేరుచేసి, రసాన్ని మాత్రమే పాత్రలోకి పంపుతుందీ ఫ్లూసర్. దీన్ని సులువుగా శుభ్రం చేసుకోవచ్చు కూడా.

### వృద్ధుల కోసం ఊతకర్ర

వృద్ధుల నడకకు చేతికర్ర అత్యవసరం. ఎంత ఊతకర్ర ఉన్నా.. బాత్‌రూమ్‌లోనో, మరో చోట ప్రమాదవశాత్తు కిందపడిపోయి దెబ్బలు తగిలించుకుంటూనే ఉన్నారు. దవాఖానలకు లక్షలకు లక్షలు చెల్లించుకుంటూనే ఉన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా కెన్ గో సంస్థ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే స్మార్ట్ ఊతకర్రలను పెద్దల కోసం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరికరం కిందపడుతున్నప్పుడు హెచ్చరిస్తుంది. దీనికి జీపీఎస్ అనుసంధానం, ఫ్లాష్‌లైట్, ఎమర్జెన్సీ కాలింగ్ లాంటి సదుపాయాలూ ఉన్నాయి. "చాలామంది పెద్దలు కొత్త సాంకేతికతకు అంత సులువుగా అలవాటు పడిపోరు. అందుకే వారు తప్పనిసరిగా ఉపయోగించే పరికరాల్లోనే టెక్నాలజీని చొప్పించాలని నిర్ణయించుకున్నాం" అంటారు కెన్ వ్యవస్థాపకుడు, సీఈవో అహ్మద్ అల్‌ఘాజీ.

తొలి విద్యుత్ ట్రాక్టర్

ఎంకే %--% వీ ట్రాక్టర్ ప్రపంచంలోనే పూర్తిగా విద్యుత్‌తో నడిచే తొలి ట్రాక్టర్. పైగా ఇది ఆటోమేటిక్‌గా.. తనంతట తానే నడుస్తుంది. డ్రైవర్ అవసరం ఉండదు. అలా రైతుల జీవితాలను మరింత సులువు చేస్తుంది. పైగా సురక్షితమైనది. పర్యావరణ కాలుష్యం కూడా ఉండదు కాబట్టి, సుస్థిరమైంది, మరింత లాభదాయకమైంది. దీన్ని మోనార్క్ ట్రాక్టర్ కంపెనీ అభివృద్ధి చేసింది. కాలిఫోర్నియాలో ఈ విద్యుత్ ట్రాక్టర్‌ను విజయవంతంగా పరీక్షించి చూశారు. దీనివల్ల కోతలు, దుక్కి దున్నడం, కలుపుతీయడంలో ఒక ఏడాదికి కేవలం ఇంధనం రూపంలోనే 79,000 డాలర్లు ఆదా అవుతాయట. కూలీల ఖర్చులు తగ్గడంతో మరో 1,20,000 డాలర్లు మిగులుతాయట. 'ట్రాక్టర్ వాడకాన్ని సులభతరం చేయడం, రైతుల పని భారాన్ని తగ్గించడం' తమ లక్ష్యమని ఆ సంస్థ సహ-వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రవీణ్ పెన్మెత్స పేర్కొన్నారు.

### గర్భ నిర్ధారణకు లాలాజలం


మూత్ర పరీక్ష ద్వారా గర్భ ధారణను నిర్ణయించడం వేల సంవత్సరాల నాటి విధానం. అయితే, బయోటెక్ కంపెనీ సాలి గ్నాస్టిక్స్ లాలాజలం (ఉమ్మి) ఆధారంగా గర్భ నిర్ధారణ చేసే సాలిస్టిక్ అనే పరికరాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలో ఇదే మొదటిది. ఈ పరికరం లాలాజలంలో బీటా హ్యూమన్ కొరియానిక్ గొనాడోట్రాపిన్ హార్మోన్‌ను 10 నిమిషాల్లో, 95 శాతం కచ్చితత్వంతో పరీక్షిస్తుంది. గర్భ నిర్ధారణ చేసేది ఈ హార్మోన్ పరీక్షతోనే. 'లాలాజలంలో నిగూఢ సమాచారం చాలానే ఉంది' అంటారు సాలిగ్నాస్టిక్స్ సహవ్యవస్థాపకుడు, డిప్యూటీ సీఈవో, ముఖ్య వ్యాపార అభివృద్ధి అధికారి గయ్ క్రీఫ్. అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదం లభించాల్సి ఉంది. అయినప్పటికీ ఇది యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఈ ఏడాదే అందుబాటులోకి వచ్చింది. మొదటి రెండు నెలల్లోనే 20,000 యూనిట్లకుపైగా అమ్ముడైంది.

### అనువాదం సులువుగా

మెటాకు చెందిన ఎం4టీ ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) మాడల్ సాఫ్ట్‌వేర్ 100 భాషలను అర్థం చేసుకుంటుంది. అది మాటల రూపంలోనైనా, రాత రూపంలోనైనా. అంతేకాదు, ఇప్పటివరకూ ఉన్న ట్రాన్స్‌లేషన్ సాఫ్ట్‌వేర్‌లలో కృత్రిమత్వం ఎక్కువ. పొరపాట్లకు ఆస్కారమూ అధికమే. ఎం4టీతో ఆ ఇబ్బంది లేదు. మెటా దీనిని అందరికీ అందుబాటులో ఉంచడం విశేషం. ఈ కోడ్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు నిరభ్యంతరంగా వాడుకోవచ్చు.

### బాలింతల డిప్రెషన్‌కు మందు

నవమాసాలు మోసి శిశువుకు జన్మనిచ్చాక తల్లి ఒక రకమైన కుంగుబాటుకు లోనవుతుంది. బాధ, భయం, అలసట ఆమెను ఆవరిస్తాయి. దీన్నే పోస్ట్ పార్టమ్ డిప్రెషన్ అంటారు. ఇది తల్లి, పిల్లల మధ్య బంధం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. ఈ సమస్యకు విరుగుడుగా జురానొలోన్ లేదా జుర్జువే అనే మాత్ర అందుబాటులోకి వచ్చింది. దీనికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆమోదం కూడా లభించింది. శిశువు జన్మించిన తర్వాత 14 రోజులపాటు తల్లి ఈ మాత్రను రోజూ వేసుకోవాలి. సేజ్ థెరాపెటిక్స్ అండ్ బయోజెన్ తయారుచేసిన ఈ బిళ్ల మూడు రోజుల్లోనే తల్లి మూడ్‌ను మెరుగుపరుస్తుంది. తల్లీ బిడ్డల అనుబంధాన్ని బలోపేతం చేస్తుంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఆయనతో పోటీపడి నటించా..

అందంగా ఉండేవాళ్లకు అభినయకౌశలం ఉండాలని లేదు. కానీ.. ప్రియాంకకు రెండూ మెండుగా ఉన్నాయి. అందుకే సదరన్ సినిమాలో దూసుకుపోతున్నది ప్రియాంక. తమిళంలో అయితే చేతినిండా సినిమాలే. తెలుగులో పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో ప్రియాంకే కథానాయిక. ప్రస్తుతం తాను తమిళంలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. ఈ సినిమాలో తొలిసారి డీ గ్లామరైజ్డ్ కేరక్టర్ చేస్తున్నది ప్రియాంక. ఈ పాత్ర గురించి ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఇది పెక్యులర్ సబ్జెక్ట్. ఈ కథలో ఉన్న ప్రతి పాత్రా వైవిధ్యమైనదే. అన్ని పాత్రలూ ఛాలెంజింగ్ రోల్సే. దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఎంతో రీసెర్చ్ చేసి తయారు చేసుకున్న కథ ఇది. మూడేళ్ల క్రితమే ఈ కథ రెడీ చేశారాయన. ఓ విధంగా ఆ కథే పాత్రధారులను ఎంపిక చేసుకుంది అనాలి. అందరూ సరిగ్గా సెట్ అయిపోయారు. ముఖ్యంగా ధనుష్‌సార్. ఇందులో ఆయన నట విశ్వరూపాన్ని చూస్తారు. ఆయనతో పోటీపడి నటించే పాత్ర నాది. నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్ర అని చెప్పొచ్చు.' అని ఉద్వేగంగా చెప్పుకొచ్చింది ప్రియాంక అరుళ్‌మోహన్.



# రకుల్ ప్రీత్‌కు శాంటా క్లాజ్ ఇచ్చిన బహుమతి ఏంటో తెలుసా?

'శాంటా నాకిచ్చిన బహుమతి నువ్వు. నీ నవ్వు, నీ జాలిగుణం.. నీ మంచితనం, నీ ప్రేమ నాకు వరం. హ్యాపీ బర్త్‌డే బేబీ.. ఇకనుంచి ప్రతి రోజూ నువ్వు కోరుకున్నవన్నీ సమృద్ధిగా నీకు దొరకాలి. హ్యాపీ క్రిస్మస్..' అంటూ పోస్ట్ పెట్టింది రకుల్‌ప్రీత్‌సింగ్. క్రిస్మస్ రోజునే తన ప్రియుడు జాకీ భగ్నానీ పుట్టినరోజు కూడా కావడంతో తన ప్రియబాంధవుడికి తన సోషల్‌మీడియా ద్వారా అక్షరాలతో ప్రేమను కురిపించేసింది రకుల్ ప్రీత్. ఈ సందర్భంగా అభిమానులు అడిగిన ప్రశ్నలకు కూడా ముద్దు ముద్దు సమాధానాలిచ్చేసింది. 'మా ప్రేమకు రెండేళ్లు. క్రిస్మస్‌రోజునే తను పుట్టాడు. ఇదేరోజు సరిగ్గా రెండేళ్ల క్రితం మాలో ప్రేమ చిగురించింది. అందుకే ఇది మాకు స్పెషల్‌డే.' అని చెప్పింది రకుల్. మరి పెళ్లెప్పుడు? అనడిగితే.. 'జీసెస్ ఎప్పుడంటే అప్పుడు..' అంటూ తెలివిగా సమాధానమిచ్చేసింది.

# కథ విని ట్రాన్స్‌లో ఉండిపోయాను

'సలార్' వసూళ్లలో దూసుకుపోతున్నది. ఈ వేగం ఎందాకా సాగుతుందో చూడాలి. ప్రభాస్ కెరీర్‌లోని భారీ విజయాల్లో ఒకటిగా 'సలార్'ను చెప్పుకుంటున్నారు. ఇదిలావుంటే ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియా ఇంటర్వ్యూలో ప్రభాస్ మాట్లాడారు. ' నా కెరీర్‌లో చేసిన విభిన్న పాత్రల్లో 'సలార్' ఒకటి. ప్రశాంత్‌నీల్ కథ చెప్పగానే కాసేపు అదే ట్రాన్స్‌లో ఉండిపోయాను. నిజంగా సవాల్‌తో కూడుకున్న పాత్ర ఇది. అందుకే వెంటనే అంగీకరించాను. 'బాహుబలి' నా కెరీర్‌కు ఒక బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ సినిమా తర్వాత కథల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి నాకు నెలకొంది. జనాల మైండ్ సెట్‌లో కూడా మార్పు వచ్చింది. మూస సినిమాలను ఇష్టపడటంలేదు. అందుకే కొత్తగా వెళ్లాలనే మంచి కథలు ఎంచుకుంటున్నాను. ప్రస్తుతం ప్రపంచం భారతీయ సినిమాలవైపు చూస్తున్నది. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, మల్లూవుడ్ అని కాకుండా భారతీయ సినిమా పరిశ్రమగా ప్రపంచం మనల్ని గుర్తిస్తున్నది. దీనికి రాజమౌళి,





# గ్లామర్ డోస్ పెంచేసిన అదా ఖాన్..

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### బివిఎల్ఆర్ కి వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ.7,792 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్లో బకాయిలో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలని తెలంగాణ నూతన ప్రభుత్వం పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలు అమలు చేయాలని మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద విద్యార్థులకు బస్ పాస్ ఉచితంగా అందించాలన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో ఉన్న గురుకులాలు, కస్తూర్బాలు, సంక్షేమ హాస్టల్ లకు సొంతభవనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు ప్లేట్లు గ్లాసులు అందించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు జగన్, వీరన్న, సంపత్, నుమాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మనోహర్, అనిల్, కోటేష్, అఖిల్, సంతోష్, సాయి, ఆనంద్, ప్రసాద్, నగేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆరు వారంటీలను అమలు చేయాలి ...టీయుడబ్ల్యూజే




**మేడ్చల్ మల్కాజిగిరి, అక్షిత ప్రతినిధి :**

టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం మల్లాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశనికి ముఖ్యఅతిథిగా యు జె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మెజారిటీ కార్యవర్గ సభ్యుల ఆమోదం మేరకు జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, యూనియన్ ను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు, జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జి బాలరాజ్ గౌడ్, కార్యదర్శి డి. వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూజర్నలిస్టులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చేందుకు వెంటనే కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నియోజకవర్గాల వారీగా త్వరలోనే శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే మార్గాలపై చర్చించడంతో పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నీ కె.వి రంగారెడ్డి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు నెట్ కోర్టు ఏర్పాటు చేసిన దేవి రవీందర్

**కొండపాక డిసెంబర్ 26 అక్షిత న్యూస్**

ఉమ్మడి కొండపాక మండలం కుకునూరు పల్లి మండలం లో లకుడారం గ్రామ వాలీబాల్ క్రీడాకారులు వైస్ ఎంపీపీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ని కలిసి వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ దృష్టికి తీసుకువెళ్లగా వాలీబాల్ క్రీడాకారులకు 20వేల రూపాయలతో నెట్ కోర్టును ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు కూడా పట్టణ ప్రాంత క్రీడాకారుల కు దీటుగా ఎదగాలని ఆకాంక్షించారు చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని వారన్నారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు గ్రామ యువత పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి జానారెడ్డి









**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని పరామర్శించారు. బిఎల్ఆర్ తల్లి ఇటీవల మరణించిననందున వారి స్వగృహానికి వెళ్లి మంగళవారం పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు నివాళు ర్పించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ , పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్ , రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి , దామచర్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ , తలకొప్పుల సైదులు, ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఇంజమూరి లలిత , దామరచర్ల, మిర్యాలగూడ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు ధైద సంజీవరెడ్డి, ఆవుల బక్కారెడ్డి, నారాయణ, కందుల నరసింహారెడ్డి , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సాగర్ రోడ్ లో సిపిఐ 99 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు పార్టీ జెండాని ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఉన్నది దున్నేవానికి భూమి కావాలని పదివేల ఎకరాలు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఉన్నదన్నారు. నాటి నుండి ఈనాటి వరకు పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పట్ల అనేక ప్రజా పోరాటాలు నిర్మించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఉన్నదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 24 కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నం కొనసాగిస్తా ఉన్నది, అదేవిధంగా రైతులకు కూడా మూడు నల్ల చట్టాలను తీసుకు వచ్చి తాత్కాలికంగా ఉపసంహరణ చేసుకున్నారు వెంటనే కార్మికులు, రైతుల పట్ల తీసుకున్న నిర్ణయాలను పూర్తిస్థాయిలో ఉపసంహరించుకోవాల న్నారు. తెలంగాణలో కూడా గతంలో అధికార పార్టీ కార్మికులు, కర్షకుల పట్ల చిన్న చూపు చూడటం వలన ఇవ్వాలా ఆ పార్టీ అధికారం కూలిపోవడం జరిగిందని వారన్నారు. భారతదేశంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలన్ని ఏకం కావాలని వారన్నారు ఏకమై కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ప్రజలను సమాయత్తం చేసి పోరాటాలు నిర్వహించి కార్మికులు, కర్షకులు, పేద ప్రజలకు అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి సయ్యద్, ధీరావత్ లింగా నాయక్, మండల సమితి సభ్యులు వల్లపట్ల ఎంకన్న, గోగుల యాదగిరి, గువ్వల అంజయ్య, బంటు రాజేశ్వరి, ఎస్కే షమీం, లింగంపల్లి సైదమ్మ, గువ్వల మట్టయ్య, జయలక్ష్మి, కళావతి, బంటు లక్ష్మమ్మ, కడారి శీను, కడారి కళావతి, వెన్నెల వెంకన్న, రాములు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి సాయి కుమార్ మృతిపై సమగ్రవిచారణ జరిపించాలి

### నిందితులను కఠినంగా శిక్షించాలి

### సామాజిక ప్రజా సంఘాల నేతలు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

డిసెంబర్ 23న రాయినిగూడెం వద్ద దళిత విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాలపై శవమైన తేలిన సంఘటనపై సామాజిక ప్రజా సంఘాల అధ్యర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా ఎస్పీ అపూర్వ రావుకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, మాల మహానాడు జాతీయ నాయకులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒకేషనల్ విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాల పై శవమైన తేలిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని దళిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో గల ఎస్సీ బాలుర బి హాస్టల్ లో గత సంవత్సరం నుండి ఉంటూ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న అనిమల్ల సాయికుమార్ దళిత విద్యార్థి రాయినిగుడెం దగ్గర రైలు పట్టాలపై శవమై కనిపించాడన్నారు. నల్లగొండ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్మార్టం చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు మాత్రమే అప్పగించడం జరిగిందన్నారు. ఎవరో పోన్ చేస్తే రాత్రిపూట హాస్టల్ నుండి వెళ్లినట్లు తెలుస్తున్నదన్నారు. కనీసం హాస్టల్ వాచ్ మెన్ కూడా లేదని తెలుస్తుందన్నారు. అధేవిధంగా అతని చెస్ట్ పై '%ా%' అనే అక్షరం రాసి ఉందని ప్రేమ వ్యవహారంలో ఎవరైనా చంపి ఉంటారా అనే అనుమానాలుకుటుంబ సభ్యులకు తలెత్తున్నాయన్నారు. రాత్రి విద్యార్థి అక్కడ నుండి ఏలా వెళ్లాడు.? ఎవరైనా తీసుకెళ్లారా.! శవమై తేలడానికి గల కారణాలు ఏమిటో అతని తోటి స్నేహితులను,ఫోన్ కాల్ డేటాను సమగ్రంగా విచారణ చేసి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలాని కోరారు. నిరుపేద దళిత విద్యార్థి కుటుంబాన్ని తమరి ద్వారా 20 లక్షల ఎక్స్ గ్రేషియా ఇప్పించ్చే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు లు చేసి ఆదుకోవాల్సిందిగా ఎస్పీ ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోలి సైదులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు





పందుల సైదులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు చింతపల్లి బాలకృష్ణ, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోడంగల్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### కోడంగల్ ను చార్మినార్ జోన్ లోనే కొనసాగించాలి

### కొడంగల్ జేఏసీ నాయకుల డిమాండ్

**కోడంగల్, అక్షిత ప్రతినిధి:**

కోడంగల్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించి చార్మినార్ జోన్ లోనే కొనసాగే విధంగా చూడాలని కొడంగల్ జేఏసీ నాయకులు ఎరన్ పల్లి శ్రీనివాస్, మడిగే శ్రీనివాస్, బుస చంద్రయ్య, రమేష్ బాబులు అన్నారు, కోడంగల్ లోని అంబేద్కర్ కు కొడంగల్ జేఏసీ ఆధ్వర్యంలో మెమొరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడంగల్ ను మహబూబ్ నగర్ జిల్లాలోకి మార్చుతున్నారని జోరుగా చర్చ జరుగుతుందని నిజంగానే మహబూబ్ నగర్ జిల్లాలో కొడంగల్ నియోజకవర్గాన్ని చేర్చితే కొడంగల్ వెనుకబాటుకు గురవుతుందని అన్నారు, మహబూబ్ నగర్ జిల్లాలో చేర్చడంతో జోగులాంబ జోన్ లో ఉద్యోగ అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని, చార్మినార్ జోన్ లో ఉండడం వల్ల హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతంలో చదువుకున్న వారు అత్యధికంగా ఐటీ రంగంలో కొనసాగుతుంటారని కోడంగల్ లాంటి ప్రాంతం వారికి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎక్కువమంది ఉండకపోవడంతో కోడంగల్ ప్రాంతం వారికి ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు, మహబూబ్ నగర్ జిల్లాలో చేర్చడంతో నియోజకవర్గ వెనుకబాటుకు గురవుతుందని ఉద్యోగ అవకాశాలు తక్కువ ఉంటాయని అన్నారు, కోడంగల్ నియోజకవర్గంలోని అదనంగా మండలాల సంఖ్య పెంచి జిల్లాగా ప్రకటించాలని అన్నారు, కోడంగల్ ప్రాంతం నుండి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం చాలా సంతోషంగా ఉందని కోడంగల్ నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలన్నారు, ములుగు, సిరిసిల్ల, గద్వాల వంటి నియోజకవర్గాలను జిల్లాలుగా ప్రకటించారని కోడంగల్ నియోజకవర్గంలో జనాభా



ప్రతిపాదికన అంతకు మించి జనాభా ఉందని జిల్లా ప్రకటిస్తే ఈ ప్రాంతం ఎక్కువ అభివృద్ధి జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు, అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నియోజకవర్గాన్ని మహబూబ్ నగర్ జిల్లాలో చేర్చమని ప్రకటన ఇవ్వాలన్నారు, ఈ కార్యక్రమంలో జెసి నాయకులు ఎర్రంపల్లి శ్రీనివాస్, మడిగే శ్రీనివాస్, రమేష్ బాబు, పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

## అసెంబ్లీ గెలుపు స్ఫూర్తిని లోక్‌సభలో చాటాలి



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 27 డిసెంబర్ 2023 పేజీలు : 8


# పకడ్బందీగా ప్రజాపాలన

28 నుంచి జనవరి 6 వరకు ప్రణాళిక

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వార్త 2లో

ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న"ప్రజా పాలన" కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల ని, ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు.



## కళ్యాణ లక్ష్మి,శాధి ముభారక్ చెక్కులు అందించిన మంత్రి, సురేఖ కార్పొరేటర్లు

వార్త 8లో



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పడిపూజ

వార్త 8లో

## ప్రజా పాలనపై ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించిన మంత్రులు

వరంగల్ ,అక్షిత బ్యూరో:

హనుమకొండ కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు ఐ, డి, ఓ,సి రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి ప్రజాపాలన పై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సిపి, ఎస్పీలు, ఉన్నత అధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశం.





వార్త 8లో

## మంత్రి పొంగులేటిని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



వార్త 4లో

## ప్రైమరీ హెల్త్ సెంటర్లను బలోపేతం చేయాలి



## డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామసభల నిర్వహణ..!

వార్త 5లో

# పకడ్బందీగా ప్రజా పాలన





## 28 నుంచి జనవరి 6 వరకు ప్రణాళిక

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### సన్నాహక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న"ప్రజా పాలన" కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాల ని, ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్ హాలులో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రజాపాలన కార్యక్రమం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన సన్నాహక సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం రాష్ట్ర మంత్రివర్గం, జిల్లా కలెక్టర్లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారని అన్నారు. ఈనెల 28వ తేదీ నుండి వచ్చే నెల 6 వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రణాళిక బద్ధంగా దరఖాస్తులు స్వీకరించాలని, అందుకోసం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని, బాధ్యతాయుతంగా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, అందరికీ సౌకర్యంగా ఉండే విధంగా ఏర్పాటు



చేసుకోవాలని, దరఖాస్తులు నింపే విధంగా యంత్రాగాన్ని సమాయత్తం చేసుకోవాలని, అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని, సాధారణ దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువ ఉన్నచోట టీములను పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ కార్యక్రమాన్ని అందరూ సమన్వయ భాగస్వా మ్యంతో విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ.... వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, ప్రభుత్వ ఉద్దేశాలను అధికారులు నెరవేర్చాలని అన్నారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని, యావత్ తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, అందరికీ ఆరోగ్యం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 10 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రారంభించినట్లు తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం త్వరలో మొదలుపెడతామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాల విషయంలో పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా ఉంటామని, అధికారులు కూడా న్యాయంగా ధర్మంగా చట్టపరంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎక్కువ మంది ఉన్నచోట ముందే తగిన జాగ్రత్తలు చేసుకోవాలని, పెద్ద గ్రామపంచాయతీలలో, మున్సిపల్ వార్డులలో క్యూ లైన్లు ఏర్పాటుచేసి ఎక్కువ కౌంటర్లతో నియంత్రించాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీటిపారుదల రంగంలో అన్యాయం జరిగిందని, గత పదేళ్లలో ఒక ఎకరానికి కూడా నీరు తీసుకురాలేదని, ఈ ప్రభుత్వం అలాకాకుండా నీటి పారుదల రంగానికి ప్రాధాన్యతనిచ్చి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రేషన్ బియ్యం సంబంధించి ప్రతి కిలో బియ్యాన్ని 39 రూపాయలు వెచ్చించి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందిస్తున్నామని, దురదృష్టం ఏమిటంటే ఆ బియ్యం రీసైకిలింగ్ అవుతుందని, పౌల్ట్రీలకు వెళుతున్నదని, ఇది దుర్మార్గమైన విషయమని,రీసైక్లింగ్ లో చేస్తున్న అసాంఘిక శక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రేషన్ సరఫరా విషయంలో ప్రక్షాళన చేస్తామని నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని అన్నారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ప్రారంభిం చుకున్నామని తెలియజేస్తూ, పాలసీలను ప్రజాప్రతినిధులమైన మేము తయారు చేస్తామని, వాటిని ప్రతి పేదవారికి అందించేది మీలాంటి అధికారులేనని అన్నారు. పటిష్టమైన ఏర్పాట్లతో, తగిన టీములతో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించాలని, దరఖాస్తులు నింపేందుకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు, మంచినీటి సౌకర్యం, టెంట్లు, కుర్చీలు, వసతులు ఏర్పాటు చేయాలని, అలాగే ఆరోగ్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గ్రామ పంచాయతీలలో దరఖాస్తుదారులు ఎవరు కూడా మిస్ కావద్దని, అందుకు తగిన



ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదవాని వద్దకు ప్రభుత్వ పథకాలు తీసుకుపోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. అందరం భాగస్వాములమై తెలంగాణను బాగు చేసే విషయంలో భాగస్వాములము కావాలని, నిర్బంధ పాలన నుండి ప్రజా పాలన దిశగా నడుద్దామని అన్నారు. అధికారులు ఎక్కువసేపు పనిచేయాలని తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు. జిల్లాలో యువతను పెడదారి పట్టించే బెల్టు షాపులు, గంజాయి అమ్మకాలపై పోలీసులు ఎక్కువ శ్రద్ధ పెట్టాలని, ఇసుక, గంజాయి, వైన్ మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని, అందరికీ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28 నుండి జనవరి 06 వరకు నిర్దేశించిన షెడ్యూల్డ్ ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంతటా గ్రామ పంచాయతీ లలో,మున్సిపాలిటీ లలో మొత్తం 151 టీమ్స్ ఏర్పాటు చేసామని అన్నారు. 844 గ్రామపంచాయతిలలో 112 టీమ్స్ అలాగే ఎనిమిది మున్సిపాలిటీలలో 182 వార్డులో లలో 39 టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28 నుండి జనవరి 06 వరకు నిర్దేశించిన షెడ్యూల్డ్ ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంతటా 58 టీమ్స్ ఏర్పాటు చేసామని 475 గ్రామపంచాయతిలలో 46 టీమ్స్ అలాగే ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులలో 12 టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా పాలనలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, అలాగే చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రతి రోజు 2 షిఫ్ట్ లలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మద్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తామని నిర్వహిస్తానని తెలిపారు. ముందుగా నిర్దేశించిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం అధికార బృందాలచే గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాకలెక్టర్ హనుమంతు కే.జెండగే యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమ ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీ ఏర్పాట్లతో ప్రజల వద్దకు తీసుకు వెళ్తామని, ప్రభుత్వం ఆశించే లక్ష్యాలను నెరవేరుస్తామని తెలిపారు. 2 లక్షల, 18 వేల 807 కుటుంబాలకు సంబంధించి మున్సిపాలిటీలలో 14, గ్రామీణంలో 37 కలిపి మొత్తం 51 టీములతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఇందుకోసం 1961 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రేపటినుండి గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని, గ్రామసభలో ఎవరైనా దరఖాస్తుదారులు ఇవ్వలేకపోతే వారి వద్ద నుండి తిరిగి తీసుకుంటామని, ఎవరైనా ఆ సమయంలో రాకపోయినా తర్వాత కూడా వారి వద్ద నుండి స్వీకరిస్తామని తెలిపారు.సన్నాహక సమావేశంలో ప్రభుత విప్ బీర్ల ఐలయ్య,, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,బాలు నాయక్, వేముల వీరేశం, నల్లమాద పద్మావతి, బి.లక్ష్మారెడ్డి, కె. జయవీర్ రెడ్డి, మందుల సామెల్, నల్గొండ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే, సూర్యాపేట ఇంచార్జి కలెక్టర్ ప్రియాంక, నల్గొండ ఎస్.పి. అపూర్వ రావు, యాదాద్రి భువన గిరిడి.సి.పి. రాజేష్ చంద్ర,సూర్యాపేట ఏ.ఎస్.పి .నాగేశ్వర రావు,అదనపు కలెక్టర్ లు రెవెన్యూ జె.శ్రీనివాస్,భాస్కర రావు,వెంకట రెడ్డిలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఒలింపిక్స్ బిడ్ కోసం కసరత్తు.. అహ్మదాబాద్‌లో ఐదు భారీ స్టేడియాల నిర్మాణం..?

అక్షిత ప్రతినిధి :

**2036లో జరుగబోయే ఒలింపిక్స్‌కు బిడ్ వేయాలని పట్టుదలతో ఉన్న భారత్.. ఆ దిశగా మరో కీలక అడుగు ముందుకేసింది. ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షాల స్వరాష్ట్రం గుజరాత్ లో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. అహ్మదాబాద్‌లో ఐదు భారీ స్టేడియాల నిర్మాణాలు చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం గుజరాత్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లుతున్నట్టు సమాచారం. ఈ ఏడాది అక్టోబర్‌లో ప్రధాని మోడీ 2036 ఒలింపిక్ గేమ్స్‌తో పాటు 2030 యూత్ ఒలింపిక్స్‌కు కూడా బిడ్ వేస్తామని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.**



ఒలింపిక్స్ నిర్వహణ అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. సుమారు 50 నుంచి 65 దేశాలు పాల్గొనే కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణకే గతేడాది బర్మింగ్‌హామ్ (ఇంగ్లండ్) వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసింది. 2026లో ఈ గేమ్స్‌ను నిర్వహించేందుకు ఆస్ట్రేలియాలోని విక్టోరియానగరం ముందుకొచ్చినా తర్వాత ఖర్చు తడిసి మోపెడవుతుందని భావించి వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. అలాంటిది ప్రపంచపటంలోని దేశాలన్నీ పాల్గొనే ఒలింపిక్స్ నిర్వహణకు ఖర్చు కామన్వెల్త్ కంటే ట్రిపుల్ అయ్యే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో మౌలిక సదుపాయాలతో పాటు ఒలింపిక్స్ ఆడేందుకు అనువైన స్టేడియాలు నిర్మించాలి. తాజాగా అహ్మదాబాద్ అదే ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో ఇప్పటికే లక్షా 30 వేల మంది సీటింగ్ కెపాజిటీ కలిగిన క్రికెట్ (నరేంద్ర మోడీ స్టేడియం) స్టేడియం ఉంది. కానీ ఒలింపిక్స్‌లో వందలాది క్రీడాంశాలను నిర్వహించేందుకు గాను నగరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐదు భారీ స్టేడియాలను నిర్మించేందుకు ఇరు ప్రభుత్వాలు (కేంద్ర, రాష్ట్ర) ఇప్పటికే అంగీకారం తెలిపినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. 50వేల మంది సీటింగ్ కెపాజిటీతో ఫుట్‌బాల్ స్టేడియం, 18 వేలు, 10 వేల సీటింగ్ కెపాజిటీతో రెండు ఇండోర్ స్టేడియాలు, ఒక ఆక్వాటిక్ సెంటర్ (స్విమ్మింగ్ క్రీడల కోసం), పదివేల మంది ప్రేక్షకుల సామర్థ్యంతో టెన్నిస్ స్టేడియాన్ని నిర్మించనున్నట్టు తెలుస్తోంది. ఇదివరకే అహ్మదాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అడా) కూడా ఈ మేరకు టెండర్స్ ప్రక్రియను ప్రారంభించినట్టు సమాచారం. స్టేడియాలతో పాటు సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి, సుందరీకరణ పనులు కూడా మొదలుపెట్టనున్నట్టు తెలుస్తోంది.

# టీటీడీ ఉద్యోగులకు భారీగా జీతాల పెంపు.. కీలక నిర్ణయాలు తీసుకున్న పాలక మండలి

తిరుమల :



తిరుమల, తిరుపతి దేవస్థానం( పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉద్యోగాల జీతాల పెంపుదలతో పాటు ఇంటి పట్టాలు, పలు చోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను మంజూరు చేసింది . మంగళవారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బోర్డు సభ్యులు, ఈవో, జేఈవోలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెద్ద జీయంగార్ల వ్యవస్థకు ఏడాదికి 60 లక్షలు, చిన్న అయ్యంగార్ల వ్యవస్థకు ఏడాదికి రూ.40 లక్షలు పెంపుదల చేయాలని బోర్డు నిర్ణయించింది. లడ్డూ పోటులోని కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.28 వేల నుంచి 38వేలకు వేతనాలు పెంచాలని నిర్ణయించింది. వాహనం బేరర్లు, ఉగ్రాణం కార్మికులు, స్కిల్ లేబర్‌గా గుర్తించి తగిన వేతనాలు పెంచాలని, కల్యాణకట్టలో పీస్‌రేట్ బార్బర్ల వేతనాలు కనీసం రూ. 20వేలు ఇవ్వాలని నిర్ణయించింది. జార?ండ్(రాష్ట్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలో టీటీడీకి ఇచ్చిన 100 ఎకరాల్లో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని నిర్ణయించింది. రూ. 15 కోట్లతో అలిపిరి వద్ద అభివృద్ధి పనులు, రూ. 2.07 కోట్లతో తిరుమలలో పోలీస్ క్వార్టర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ఫిబ్రవరిలో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా పీఠాధిపతును ఆహ్వానించి సదస్సు నిర్వహించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

# ప్రైమరీ హెల్త్ సెంటర్లను బలోపేతం చేయాలి

### పల్లె, బస్తీ దవాఖానల పనితీరు మెరుగుపరుచుకోవాలి

### మాత శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలి

### తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన వారికి రక్త నమూనాలను సేకరించి రోగ నిర్ధారణ పరీక్షలు వేగవంతం చేయాలి

### నేషనల్ హెల్త్ మిషన్ పై ఉన్నత స్థాయి సమీక్షలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ అధికారులకు అదేశం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ హైదరాబాదులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సమీక్షలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రాష్ట్రంలో అమలవుతున్న వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల అధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సమీక్షలో మంత్రి సి.దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువగా ఉండి వారి ఆరోగ్యానికి, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం పై అవగాహన కల్పిస్తూ, వారికి సరైన మందులు అందిస్తూ, బాలింత, శిశు మరణాలను తగ్గించేందుకు వారు చేస్తున్న కృషిని మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన నర్సులకు మిడ్ వైఫరీ ట్రైనింగ్ ను ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రులలో సహజంగా డెలివరీలు జరిగేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మాతా శిశు సంరక్షణకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. చైల్డ్ హెల్త్ లో భాగంగా టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా అవసరమైన శాంపిల్స్ కలెక్ట్ చేసి టెస్టులు వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఈ సమీక్షలో అధికారులను ఆదేశించారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అమలవుతున్న పల్లె , బస్తీ దవాఖాన, పిహెచ్ సీ ల పనితీరును మెరుగుపరచుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి సందర్భంగా ఆదేశించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణ కు తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ ల నివారణకు అవసరమైన మందులు, పరీక్షలను అందుబాటులో ఉంచాలి.టీబీ, కుష్టు వ్యాధి నివారణకు చర్యలు చేపట్టాలి. గ్రామ సభల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలి.ఈ సమీక్ష సమావేశంలో మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్, జేడిలు డాక్టర్ పద్మజ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ రాజేశం, డాక్టర్ జాన్ బాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రసాద్ ,డాక్టర్ నందిత, డాక్టర్ శ్రీదేవి డాక్టర్ సుమిత్ర, సీఏఓ,సీఈఓ లు పాల్గొన్నారు.

# 2024 మాదిగ డైరీ ఆవిష్కరణకు భారీ సంఖ్యలో తరలి రండి -

### తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం





**శేరిలింగంపల్లి: అక్షిత ప్రతినిధి న్యూ తెలంగాణ:**

తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం 6వ హర్షిక మహాసభ 03 - 01 -2024 రోజున 2, గంటలకిఫెడరేషన్ యాప్ తెలంగాణ చాంబర్స్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాయలసీమ రుచులు లేన్ . హైదరాబాద్ నాంపల్లి కోటి రోడ్డు. రెడ్ హిల్స్ లో నిర్వహించే సభకు రావాలని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కడతాల విజయలక్ష్మి మాదిగ. జిల్లా అధ్యక్షులు మంద స్వామి అంబేద్కర్ సంఘం శేరిలింగంపల్లి కోశాధికారి మల్లాని ప్రభు మంగళవారం రోజు కామ్రేడ్ బిక్షపతిని మరియు తెలంగాణ అంబేద్కర్ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు ప్రజా గొంతుక జల్లే విజయ్ ని కలిసి ఆహ్వానించడం జరిగింది.

# హిందూ బంధువులకు పూజిత అక్షింతల వితరణ ఆహ్వానం




**జనగామ, అక్షిత ప్రతినిధి:**




జనగామ జిల్లా నర్మెట మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10.00 గంటలకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అయోధ్య రామ లీల మందిరంలోని ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతల కళాశాల వితరణ ఆహ్వానం సందర్భంగా నర్మేట ఆంజనేయ స్వామి దేవాలయం నుండి తిరిగి దేవాలయం వరకు శ్రీరామ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుంది. కావున ఇదే ఆహ్వానంగా భావించి హిందూ బంధువులు, రామ భక్తులు పై సమయానికి విచ్చేసి విజయవంతం చేయగలరని బజరంగ్ దళ్ నర్మెట్ట మండల శాఖ.

# తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు మృతి..

### మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: వెంకట మల్లయ్య...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం బానజీ పేట గ్రామానికి చెందిన మాటూరి రమేష్, తండ్రి మల్లయ్య రోజువారి వృత్తిలో భాగంగా తేదీ 25/ 12/2023 రోజున సాయంత్రం 4 గంటల సమయంలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా కాలుజారి పై నుండి క్రింద పడి అక్కడికక్కడే మరణించడం జరిగింది. మంగళవారం రోజున తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య , జిల్లా కమిటీ సభ్యులు గైని శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, పగిడిపల్లి కృష్ణ, తాళ్ల పెల్లి అంజయ్య , టిసిఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, బాల్నే రాజయ్య, బుర్ర లక్ష్మీనారాయణ, కుర్ర రాజు, బాల్నే వెంకట మల్లయ్య.మాటూరి రమేష్, యొక్కభౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. రమేష్ చనిపోవడం చాలా బాధాకరం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు.వారి కుటుంబానికి. పగడ సానుభూతి తెలియజేస్తున్నాము. వారు మాట్లాడుతూ మృతుడికి భార్య నాగమణి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అలాగే కల్లుగీత వృత్తి చాలా ప్రమాదకరమైంది ప్రభుత్వం ప్రమాదాలు జరగకుండా తక్షణమే సేఫ్టీ మోకులను అందించాలని కోరుచున్నాము.. వారితోపాటు మాటూరి యాదగిరి, మాటూరి బాలరాజు, ఆకుల కొండయ్య కనకటి భాస్కర్, ఎం శ్రీనివాసు, పగడపల్లి కుమారస్వామి, గైని రామచంద్రం , అనంతం తదితరులు ఉన్నారు.

# గోవుల తరలింపు అడ్డగింత

### మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులకు అప్పగించిన హిందూ వాహిని




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ నుండి ముకుందాపురానికి మంగళవారం అక్రమంగా తరలిస్తున్న గోవులను హిందూ వాహిని కార్యకర్తలు అడ్డుకున్నారు.గోవులను, అక్రమంగా గోవులను తరలించే వాహనాన్ని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. అక్రమంగా గోవులను తరలించే వారి మీద కేసు నమోదు చేయమని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తరువాత మిర్యాలగూడ టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆవులను గోశాలకు తరలించారు.కార్యక్రమంలో హిందూ వాహిని కార్యకర్తలు రామకృష్ణ, వనం మదన్మోహన్, పరంగి శ్యామ్ కుమార్, ధనావత్ రమేష్ నాయక్, సుబ్రహ్మణ్యం, రాజు, రాకేష్ నాయక్ పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సిపిఐ ఆవిర్భావ వేడుకలు

గ్రామ గ్రామాన సిపిఐ ఆవిర్భావ వేడుకలు.

పేదప్రజల కోసం పనిచేసేది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే.

సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు.





**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఈ రోజు సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం తో పాటు, మండలం లోని అన్ని గ్రామాలలో అరుణ పతకాలు ఎగుర వేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేద ప్రజల సమస్యల పై, వారి హక్కుల పరిరక్షణ కొరకు నిరంతరం వారి తరుపున పోరాడేది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే నని, దోపిడీ, పీడనలు లేని ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం సిద్ధించే వరకు , పేద ప్రజల తరుపున కమ్యూనిస్ట్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, నీతి, నిజాయితీతో పని చేసేది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన అన్నారు. మండల కేంద్రంలో పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు యడ్ల అంజిరెడ్డి ఆవిష్కరించగా, కార్యక్రమం లో సిపిఐ మండల నాయకులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకటరెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జం రమేష్, వీరాస్వామి, యేసుపాదం, చింతలచెర్వు పుల్లయ్య, పంగ గోవిందు, ఈద సైదులు, మచ్చా వీరాస్వామి, ఈద నాగయ్య,షైక్ నబిసాహెబ్ ,చింతల నవీన్, వీరబాబు, పంగ సైదులు, వ్యవసాయ కార్మిక సంఘము అధ్యక్ష, కార్యదర్శులు, రెడిపంగు సైదులు, తాళ్ల తిరపయ్య ప్రధాని సైదులు, శేషగిరి, బొందయ్య, పోకల ఆంజనేయులు, ఈశ్వరచారీ, మెండే లింగరాజు, ఇద్దయ్య, చిన్న భద్రయ్య  తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన గ్రామసభల నిర్వహణ..!

## మంత్రి పొంగులేటి పాయింట్స్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వానికి కళ్ళు.. చెవులు ప్రభుత్వ అధికారులే... డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ..! ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ.మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలి..! ప్రతి మండలంలో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలి.! దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు. ప్రతి దరఖాస్తును స్వీకరించాలి.ప్రతి దరఖాస్తు దారునికి 5 నిమిషాల నుండి 10 నిమిషాలు కేటాయించాలి.ప్రజా పాలన కార్యక్రమం లో అధికారులు , ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనది.అధికారులు బాధ్యతయితంగా పని చేయాలి.దరఖాస్తు దారునికి రూపాయి ఖర్చు లేకుండా చూడాలి.జిరాక్స్ సెంటర్ లలో కూడా ఎక్కువ మొత్తం వసూలు చేయకుండా చూడాలి.తగిన్నన్ని కౌంటర్లు , ఏర్పాటు చేయాలి.బాధ్యతాయుతమైన అధికారి చే రశీదు అందజేయాలి.అనంతరం ప్రతి ధరకాస్తు వివరాలు కంప్యూటర్ లో నమోదు చేయాలి.! హన్మకొండ జిల్లా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సీక్తా పట్నాయక్, శాంతి భద్రతల వివరాలు వివరించిన వరంగల్ పోలీస్ కమిషనర్  అంబర్ కిషోర్ జా ,.ఈ సమావేశంలో జనగామ జిల్లా వ్యాప్తగా ప్రజా పాలన పై తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, మంత్రి గారికి వివరించారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా పట్ల శ్రద్ధ వహించాలి-సీఐ సత్యనారాయణ రెడ్డి




**చేర్యాల,డిసెంబర్ 26 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణానికి చెందిన వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మంగళవారం చుంచనకోట చౌరస్తా వద్ద చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉదయం 6 గంటలకు 5కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించి పరుగును పూర్తి చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 5కే రన్ లో పాల్గొన్న వాళ్ళందరిని అభినందిస్తూ,ప్రతీ ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా శారీరక వ్యాయామం కోసం ఖచ్చితంగా సమయం కేటాయిస్తూ అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని సీఐ అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద టీచర్స్ అసోసియేషన్ చేర్యాల సభ్యులు, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల పోలీసు సిబ్బంది, చేర్యాల వాకర్స్ అసోషియేషన్ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నది బీజేపీ ప్రభుత్వం ....యస్ కె యాకుబ్.

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ప్రజాసమ్యాన్ని కేద్రంలోని బీజేపీ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందని యస్ కె యాకుబ్ అన్నారు. ఈ రోజు మండల పరిధిలోని కితవారి గూడెం గ్రామం లో సిపిఎం పార్టీ సమావేశం యానాలా సోమయ్య అధ్యక్షతన జరిగింది.  ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి పార్టీ మండల కార్యదర్శి ఎస్ కె యాకుబ్ మాట్లడుతూ కేద్రం లో బీజేపీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి సమస్య లు మరింత తీవ్ర మైనాయని, రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నాయి, కార్మిక చట్టాలు రద్దు చేసి చరిత్ర లో ఎప్పుడు లేని నిరుద్యోగ మహిళల మీద దాడులు కుల మత దురహంకార దాడులు పెరిగాయి అని, యేటా రెండూ వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కస్తూ సామాన్య ప్రజల ప్రాణాలతో చెల గాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతున్న వారిని దేశ ద్రోహులు గా చిత్రికరిస్తున్నారన్నారు. రాష్ట విభజన సమస్యలు పరిష్కారం చెయ్యకుండా కాలయాపన చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ప్రజల దృష్టి మరల్చ టానికి మత పరమైన విభజన సృష్టించుతూ బీజేపీ రాష్టం లో బలపడేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందకే బీజేపీ ని రాష్టం లో కూకటి వేళ్ళతో పెగిలించి పారదోలాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు తుమ్మల సైదులు దోసపాటి బిక్షం మాజీ ఎంపీటీసీ జుట్టు కొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి శ్రీనివాస్ పఠాన్ మహబూబ్  అలీ అంబటి బిక్షం మట్టయ్య సుధాకర్ మాజీ సర్పంచ్ ఏమగాణి వెంకటేశ్వర్లు బి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# బాహుపేట క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు, బైకు ఢీ





## బైకుపై ఉన్న ఇద్దరి మృతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బంధువు అంత్యక్రియలకు వెళ్లివస్తుండగా ఘటనధర్మసాగర్‌లో తీవ్ర విషాదం. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు దర్మరణం చెందారు. బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా బైకు, ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందారు. ఈ ఘటన హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారు బాహుపేట క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం మధ్యాహ్నం సుమారు 2గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హన్మకొండ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు సుదర్శన్(58), బొడ్డు సోమయ్య(55) అన్నదమ్ములు. సుదర్శన్‌కు భార్య యాదమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. సోమయ్యకు భార్య శోభ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. సోమయ్య భార్య శోభ ధర్మసాగర్ ఎంపీటీసీగా కొనసాగుతున్నారు.అయితే.. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ శివారులోని బాహుపేటలో దగ్గరిబంధువు మృతి చెందగా, అన్నదమ్ములు సుదర్శన్, సోమయ్యలు బైకుపై వెళ్లారు. అక్కడ అంత్యక్రియలు ముగిసిన తర్వాత ఇద్దరు కలిసి బైకుపై తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ %--% కరీంనగర్ జాతీయ రహదారిపై బాహుపేట క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన అన్నదమ్ములిద్దరినీ 108వాహనంలో ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే వారు మృతి చెందినట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఎంజీఎంలో మృతదేహాల వద్ద రోదిస్తున్న బంధువులను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించి ఓదార్చారు.

## అక్షిత ఎఫెక్ట్. కదిలిన రెవెన్యూ యంత్రాంగం....



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల. పరది బహదూర్ పల్లి



మంగళవారం, 26 డిసెంబర్ 2023 అక్షిత

### ప్రభుత్వ స్థలంలో కంటైనర్‌తో కబ్జా

సెలవు దినాలు వచ్చినయంటే కబ్జరాయులకు పండగే...

ప్రభుత్వ స్థలాలకు కబ్జాలకు పాల్పడితే.చర్యలు ఇవి.?

మేడ్చల్, అక్షిత బ్యూరో :

గండి మైసమ్మ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు కాపాడటంలో రెవెన్యూ అధికారులు విఫలమై పోతున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నా చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని. బహదూర్ పల్లి సర్వేనెంబర్ 131 ప్రభుత్వ స్థలంలో సూచిక బోర్డు ప్రక్కనే ఉన్న కంటైనర్ తో దర్జాగా కబ్జాకు ప్రయత్నం. చేశారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులతో [illegible]..? తప్పుడు సర్వేలతో గతంలో. రెవెన్యూ అధికారులు 131 సర్వేనెంబర్ భూమిలో వేరే విధానంగా సర్వే చేసి కబ్జాదారులకు సహకరిస్తున్నట్లుగానే ఉందని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ ఆర్ సాయి యాదవ్. బహదూర్ పల్లి తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గతంలో 131 సర్వే నెంబర్ లో మూడుసార్లు కూల్చివేతలు చేపట్టిన మళ్లీ కబ్జాలకు తెగబడుతున్నారు. ఎలాంటి చర్యలు కేసులు లేకపోవడం గమనార్హం..? ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు 131 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలం న్యాయపరంగా పరిశీలన చేసి కబ్జాలకు పాల్పడకుండా హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ చేయాలని అధికారులను కోరుతున్నామని అన్నారు.

సర్వేనెంబర్ 131 లో కంటైనర్ తో కబ్జా అనే శీర్షిక కథనంతో మంగళవారం అక్షిత. జాతీయ దినపత్రికలో ప్రచురితమైంది. వార్తను పరిశీలన చేసిన రెవెన్యూ అధికారులు వెంటనే సిబ్బందితో కలిసి జెసిపితో సాయంతో ప్రభుత్వ స్థలం నుండి. కంటైనర్ డబ్బాను తీసి వేశారు. తాసిల్దార్ టి. సుచరిత. మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు సిమెంటు ఫోల్సు ఫెన్సింగ్ కంటైనర్ డబ్బాలతో కబ్జాలకు పాల్పడితే. ఎంతటి వారినైనా. సహించబోమని. చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు...

## మంత్రివర్యులని మర్యాదపూర్వకం కల్సిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజాపాలనలి పై ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశానికి హాజరైయిన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచారపౌర సంబంధల శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



## డిసెంబర్ 28న ప్రారంభం కానున్న ప్రజా పరిపాలన కార్యక్రమం ... తాసిల్దార్ నిజాముద్దీన్

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పరిపాలనను అందించడానికి ఈనెల 28వ తారీకు నుండి జనవరి 6 తారీకు వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాడుగులపల్లి తాసిల్దార్ ఎస్ కే జమీరుద్దీన్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాలకు ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, చేయూత పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవడానికి ఆయా గ్రామాలలో కేటాయించిన రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేశారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి హద్దు మీరితే చర్యలు వరంగల్ సిపి



**వరంగల్,అక్షిత బ్యూరో :**

న్యూ ఇయర్ వేడుకలలో అందరూ సంతోషంగా ఉండాలి. ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపినట్లయితే వారిపై కేసు నమోదు. ప్రజల రక్షణకై పోలీసులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలియజేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

## కట్ట శేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

నల్లగొండ నియోజక వర్గం మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన కట్ట శేఖర్ రెడ్డి సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ మాతృమూర్తి కట్ట జానమ్మ గత మూడు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళవారం కట్ట శేఖర్ రెడ్డి, కట్టా సత్యనారాయణ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు పూలదండ వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, అక్షిత ప్రతినిధి :

వరంగల్ ఇంచార్జీ పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిచి రాష్ట్ర సమాచార,రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకుగాను రామకృష్ణ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి 2014 నుంచి 2019 వరకు లోక్ సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించాడని ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందినందుకుగాను శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరమని అన్నారు.మన రాష్ట్రంలో ఇండ్లు లేకుండా చాలామంది ప్రజలు బాధలు పడుతున్నారని టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని ఇకనుండి ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ఇల్లు లేని వారికి తప్పకుండా మంత్రి ఇల్లు ఇప్పిస్తారని ఎవరికీ అన్యాయం జరగదని అందరూ ధైర్యంగా ఉండాలని రామకృష్ణ అన్నారు.

# ఘనంగా సీపీఐ 99 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....





## కమ్యూనిస్టు పార్టీ ద్వారానే సమానత్వం సిద్ధిస్తుంది...

### సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్....

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా. మంగళవారం.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో షాపూర్ నగర్,బాచుపల్లి,గిరినగర్,జగతగిరిగుట్ట, గాజులరామరం, శ్రీనివాస్ నగర్,అంజయ్య నగర్, లెనిన్ నగర్ తదితర ప్రాంతాల్లో ఎర్రజండాలను ఎగురవేయ్యడం జరిగింది.అనంతరం మక్దుం నగర్ లో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం పరిపాలనలో భారతదేశం అనగదొక్కపడుతుంటే ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్య కావాలనే ప్రధాన డిమాండ్ తో 1925 డిసెంబర్26 న భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేశారని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అనేక మంది నిర్బంధాలకు గురై అమరులను కూడా అందించిన చరిత్ర సీపీఐ దే నని అన్నారు.స్వాతంత్రం వచ్చాక దేశ ప్రజలందరికి సంపదను సమానంగా. పంచాలని,ఏ ఒక్కరి సొంతూ కాకూడదని దానికి మార్గం సోషలిస్టు వ్యవస్థ స్థాపన అవసరం అని చెప్పి ప్రజల కోసం తెలంగాణ సాయుధ పోరాటం, భూపోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సీపీఐ కె దక్కుతుందని అన్నారు. అన్ని పార్టీలు కులం,మతం,ప్రాంతం పేరుతో రాజకీయాలు చేస్తున్నాయి కానీ దేశ ప్రజలకు కావాల్సిన విద్య,వైద్యం, ఇండ్లు, భూమి, ఉపాధి అంశాలను మాత్రం మాట్లాడట్లేదని, డబ్బులు,మద్యం తో రాజకీయాలు నిర్వహిస్తున్నాయని విమర్శించారు. రానున్న రోజుల్లో ప్రజలకు అసలు సమస్యలను తెలిపి రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారం కోసం కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ భూమి లేని వారికి భూమి పంచాలనే డిమాండ్ తో నాడు,నేడు పోరాటం నిర్వహిస్తున్నది కమ్యూనిస్టు పార్టీనేని అన్నారు.రానున్న రోజుల్లో భూమిలేని నిరుపేదలకు భూమి పంచె వరకు భూపోరాటం నిర్వహిస్తామని, పేద ప్రజలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, భూమి సమస్య తీర్చడానికి పోరాటం నిర్వహిస్తామని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలసంఘం ఆధ్వర్యంలో పిల్లలు భారత నాట్యం కళలు ప్రదర్శించారు.లిఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శులు రాము,దుర్గయ్య, కార్యవర్గ సభ్యుడు కృష్ణ,సహదేవ్, సదానంద, సాయిలు, యువజన అధ్యక్షుడు సంతోష్, శాఖ కార్యదర్శులు శేఖర్,సుధాకర్,రాజు,నర్సింహారెడ్డి, నాయకులు వెంకటేష్, నర్సయ్య,ఖయుమ్, రాజు, యాదయ్య, బలనర్సయ్య,కనకయ్య, రాకేష్, యూసుఫ్, చంద్రమౌళి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు..

# భారత కమ్యూనిస్టు పార్టీకి 99సంవత్సరాలు నిండినవి

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

దేశ రాజకీయాల్లో నిర్ణయాత్మక పాత్ర వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ది. ఈ 99 సంవత్సరాల ప్రస్థానంలో విప్లవకర పార్టీగా అనేక పోరాటాలు నిర్వహించింది . స్వాతంత్ర స ము పార్జనక జరిగిన పోరాట జ్వాలల్లో ఉద్భవించిన పార్టీ. సంపూర్ణ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన మొట్టమొదటి పార్టీ. నిజాం నిరంకుషత్వానికి ఎట్టి చాకిరి విముక్తికి, దేశముక్కులు, జాకీర్దారులు, మజాకార్ల ఆగడాల కు వ్యతిరేకంగా మహత్తర విరోచిత సాయుధ పోరాటాన్ని నిర్వహించింది, భూ పోరాటాలు భూ సంస్కరణల కై పోరాడిన పార్టీ.4500 మంది అమరులై, 4000 గ్రామాలకు విముక్తి కలిగించిన పార్టీ .10 లక్షల ఎకరాల భూమిని పంచి పెట్టిన పార్టీ. రాజభరణాలు రద్దు బ్యాంకుల జాతీయ కరణ , పరిశ్రమలు గనులు జాతీయకరణ చేయుటలో, సమరశీల పోరాటాలు నిర్వహించిన పార్టీ. కమ్యూనిస్టు దేశాలతో మైత్రి కొనసాగించి సోషలిస్టు దేశాల సహకారంతో 80 శాతం కీలక రంగ భారీ పరిశ్రమలకు ప్రభుత్వ రంగంలో స్థాపించుటకు తోడ్పడింది. ప్రజా సంఘాలు స్థాపించి వివిధ రంగాల్లో అనేక పోరాటాలు నిర్వహించి, కార్మిక హక్కుల కై పోరాడుచున్నది. మహిళా సాధికారత చట్టసభల్లో మూడవ వంతు రిజర్వేషన్ల కై, గృహహింస వ్యతిరేకంగా, అనేక ఆందోళనలు చేపట్టుగా జరిగింది. విద్యారంగంలో డొనేషన్ల పద్ధతిని రద్దు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలని, నిరుద్యోగం పని, భూమిలేని నిరుపేదల కోసం సాగు భూమి, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పక్క ఇండ్లు మంజూరు చేయాలని, కూలి రేట్లు పెంపుదల కోసం, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయుట కోసం, ధరలను నియంత్రించా లని, బ్లాక్ మార్కెట్లు అరికట్టాలని, దొంగ నిల్వలను వెలికితీయాలని అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎండి మైమూర్, సీనియర్ కామ్రేడ్ ఇందనూర్ బషీర్, మండల కార్యదర్శులు శ్యాంసుందర్, రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి రహీం, ఏఐవైఎఫ్ ముస్తఫా, వార్డు సభ్యులు ఈశ్వరయ్య, అనంతయ్య, అనంతమ్మ, బిచ్చప్ప, రైతు సంఘం మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ, పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి నాయకులు దళిత హక్కుల పోరాట సమితి లవ్ యు రాష్ట్ర అధ్యక్షులు ముసిరిప రాములు పాల్గొనుట జరిగింది.




# దుండిగల్ తండా టూ లో ప్రభుత్వ స్థలం కబ్జాల పరం..

### రాంమ్ కి. వైకుంఠ దామం ఎదురుగా.కోట్లల్లో విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడేదెవరు..?

### జాడ లేని రెవెన్యూ సిబ్బంది. అధికారులు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా.ఉంది. సామెత...





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో. దుండిగల్ తండా టూ లో సర్వేనెంబర్ 684.లొ రాంకీ కంపెనీకి ఎదురుగా.గతంలో ఇదే స్థలంలో నిర్మాణాలు చేపడితే.ఆర్ ఐ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బందితో.కలిసి కూల్చివేతలు చేపట్టారు.సెలవు దినాలు రావడంతో మళ్లీ అదే స్థలంలో ఏకంగా. జెసిపితో పునాదులు తీసి గ్రానైట్ రాయి నింపుతూ. పనులు ప్రారంభించారు. మరొక పక్కన వైకుంఠధామం పట్టణ ప్రగతికి ఎదురుగా.కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్..మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు ఉండటం గమనార్హం..పట్టణ ప్రగతి ఎదురుగా. ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తండా వాసులు ఫంక్షన్ హాల్ కు నిర్మాణానికి. స్థానిక ఎమ్మెల్యేతో మంజూరు .చేసుకోవాలని.అనుకున్నాం కానీ ఈ లోపే ఫెన్సింగ్ చేశారంటే రెవెన్యూ అధికారులకు తెలిసి జరుగుతుందా.తెలియక జరుగుతుందా. పలు అనుమానాలు తావిస్తుందని తండావాసులు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇది ఏమైనా ప్రభుత్వ స్థలం కబ్జాలు కాకుండా రాంమ్ కి ఎదురుగా.ఉన్న స్థలాన్ని వైకుంఠధామం ఎదురుగా. ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలన చేసి. కబ్జాదారులపై కఠినమైన చర్యలు.కేసులు నమోదు చేయాలని. ప్రభుత్వ స్థలాలు కాపాడాలని.తండా టు నాయకుడు.హనుమంత్ నాయక్ కోరుతున్నారు...



# మంత్రి తుమ్మలను మర్యాధపూర్వకంగా కలిసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

ఖమ్మం/ అక్షిత బ్యూరో :



నూతనము గా ఎన్నికైన ఖమ్మం జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ చేనేత సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి అభినందనలు శుభాకాంక్షల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్లు రమేష్ వాసిరెడ్డి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు షేక్. నయీమ్ పాషా వల్లోజు శ్రీనివాసరావు టి సంజీవ రెడ్డి కనపర్తి వెంకటేశ్వర్లు ఎన్ వి కృష్ణారావు బి బాలాజీ పిడి వెంకన్న పి నవీన్ బాబు జింకా వెంకన్న షేక్ సాదిక్ ఆలీ డాక్టర్ శ్రీనివాసరావు శ్రీనివాస్ రావు సుధారాణి లావణ్య జి శంకర్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మండల పడిపూజ







## అయ్యప్ప నామంతో మారుమోగిన దేవాలయం

కోదాడ అక్షిత ప్రతినిధి

కోదాడ పట్టణ పరిధి హుజూర్నగర్ రోడ్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం గుడి కమిటీ వారు స్వాములు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఉదయం ఐదు గంటలకు మహాగణపతి హెూమం అయ్యప్ప స్వామికి నవ కలశ పూజ సువర్ణపుష్మములతో అర్చన 18 రకాల పండ్ల రసాలతో అయ్యప్ప స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దాత దంతాల నాగయ్య దమయంతిల ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం సాయంత్రం మాలదారులు అగ్నిగుండ ప్రవేశం చేసి 108 బాలబాలికలతో జ్యోతులతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్లూరి పద్మజ దంతాల శ్రీను దంపతులు గుడి అధ్యక్షులు రేపాల ప్రసాదరావు ప్రధాన కార్యదర్శి చల్లా రామ్మూర్తి బొలిశెట్టి కృష్ణయ్య బేతవోలు గురుస్వామి సురభి నరసయ్య లక్ష్మీనారాయణ నాగేశ్వరరావు ఓరుగంటి శ్రీను సుబ్బిశెట్టి గురుస్వామి శ్రీను గురు స్వామి సత్యం రామనాథం సైదులు ఆలయ డైరెక్టర్లు మాలధారులు పట్టణ భక్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,శాధి ముభారక్ చెక్కులు అందించిన మంత్రి, సురేఖ కార్పొరేటర్లు

వరంగల్, అక్షిత బ్యూరో:

పేదింటి యజమానులకు ఆడపిల్ల భారం కాకుండా ప్రభుత్వాలు చొరవ చూపి వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నారని 22 వ డివిజన్ కార్పొరేటర్ కుమారస్వామి అన్నారు. మంగళవారం నగరంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో తూర్పు నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల వారికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యం లో అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు22 వ డివిజన్లోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమం లో వరంగల్ మండల తహసీల్దారు ఇక్బాల్ లుచెక్కులను అందజేశారు ఇట్టి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ గెలుపు స్ఫూర్తిని లోక్‌సభలో చాటాలి

## మాజీ మంత్రి జానారెడ్డి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

సంక్షేమం పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం అవినీతి, అక్రమాలు ఒక్కొకటిగా బయటకు తీసి ప్రజల ముందు పెడతామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. 12 అసెంబ్లీ స్థానాల్లో 11 గెలవడంతో సీనియర్ నాయకుల, కార్యకర్తల శ్రమ ఎక్కువ ఉందన్నారు. డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ కు సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ఆయన అన్నారు. వచ్చే మునిసిపల్ , గ్రామపంచాయితీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి అన్ని స్థానాలను, ఎంపిలను గెలిపించుకోవాలని కోరారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, యాదవ్, రాష్ట్ర నాయకులు దిరవత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి, దామచర్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస, తలకొప్పుల సైదులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గోపగాని మాధవి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ. సలీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఎండి. ఆరిఫ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఇంజమూరి లలిత, దామరచర్ల మిర్యాలగూడ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు, దైద సంజీవరెడ్డి, ఆవుల బక్కారెడ్డి, నారాయణ, కందుల నరసింహారెడ్డి , కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ గౌడ్, పాల్గొన్నారు.

# నడి రోడ్డుపై అందరూ చూస్తుండగానే దారుణంగా యువకుని హత్య

అదిలాబాద్ /అక్షిత బ్యూరో



నడి రోడ్డు పై అందరూ చూస్తాడగానే యువకుడ్ని వెంబడించి గొడ్డలితో నరికి,కత్తులతో హత్య చేసిన సంఘటన ఇచ్చోడ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం ఓ యువకుడ్ని ఇద్దరు వ్యక్తులు గొడ్డలితో, కత్తులతో సిరిచేల్మా చౌరాస్తా మీదుగా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో దొరికించుకొని గొడ్డలితో నరికి,కత్తులతో దాడి చేసి హత్య చేశారని తెలిపారు. హత్య గురైన యువకుడు వాములే ఈశ్వర్ (32)గుర్తించారు, మృతుడు మండలంలోని గుండివాగు గ్రామానికి చెందిన వ్యక్తి,ఇచ్చోడ మండల కేంద్రంలోని టీచర్ కాలనీలో నివాసం ఉంటున్నారు, మృతిని బాబాయ్ పాండురంగ్, అతని కుమారుడు సూర్య కాంత్ లు హత్య చేసి స్థానిక పోలీసులు స్టేషన్లో లొంగిపోయారు, భూమూల పంపిణీ లో భాగంగానే హత్య జరిగినట్లు తెలుస్తోంది. ప్రజల మధ్య లో దారుణ హత్య జరగడం ఈ ప్రాంతంలో మొదటి సంఘటన కావడం సంచాలనం రికేతించింది. మృతిని భార్య కవిత పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు, మృతునికి భార్య,నాలుగు సంవత్సరాల ఒక కూతురు ఉన్నారు.

